

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 8 అక్టోబరు 2025 పేజీలు 8

# మాస్ లేదు... గీసు లేదు...

# కష్టపడ్డ వారికే టికెట్లు

## - సమన్వయ కమిటీ నిర్ణయం

**మహబూబ్ నగర్ ,సూర్య ప్రతినిధి:** మాస్ లేదు గీసు లేదు, పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకే స్థానిక సంస్థల టికెట్ల కేటాయింపులో తగిన గుర్తింపు ఉంటుందని మిడ్జిల్ మండలం సమన్వయ కమిటీ సభ్యులు స్పష్టం చేశా రు. మంగళవారం మిడ్జిల్ మం డల కేంద్రంలో ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేసి పత్రిక ప్రకటన విడుదల చేశారు. పార్టీకి కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలను కాదని ఇతరులు ఎంత పెద్ద వారైనా టికెట్ కోసం ప్రయత్నించి అన్యాయం చేస్తా మంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. దీనిపై రాజీ పడేది లేదన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మిడ్జిల్ మండలాభివృద్ధి కోసం పని చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఎవరో పార్టీకి సంబంధం లేని నాయకులు మాస్ లీడర్లమని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి గందరగోళం సృష్టిస్తామంటే సహించేది లేదని హెచ్చరించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులకు గుర్తింపునివ్వడం పార్టీ ముందున్న ప్రథమ కర్తవ్యం అని అన్నారు. మిడ్జిల్ మండలంలో అనాదిగా కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని స్పష్టం చేశారు. అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీని గడ్డి కనిపించిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. ఏది ఏమి జరిగినా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిర్ణయం శిరోధార్యమని అన్నారు. మిడ్జిల్ మండల అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అహర్నిశలు కృషి చేస్తున్న సందర్భాన్ని పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని ధిమాను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మిడ్జిల్



మండలాభివృద్ధి చేసుకోవడం తమ కర్తవ్యమని అన్నారు. ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల తో పాటు సర్పంచ్ ఎన్నికలను కూడా సమన్వయంతో సమిష్టి కృషితో పనిచేసే గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఎలాంటి అసంతృత్తులు అవమానాలు లేకుండా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సూచనలు పాటిస్తూ పార్టీని విజయ తీరాల వైపు నడిపిస్తామని సమన్వయ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తంగెళ్ళ అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ తాజా మాజీ ఎంపీటీసీ ఎండీ గౌస్, మాజీ సర్పంచులు శారద వెంకటయ్య, నాగమ్మ సాయిలు, మల్లికార్జున్రెడ్డి ఉన్నారు.

**పుకార్లు నమ్మొద్దు :** మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి ఎవరో ఒక మాస్ లీడ ర్ వస్తున్నట్లు కొన్ని పత్రికలు చేస్తున్న ఊహాజనిత ప్రచారా లు పుకార్లు నమ్మవద్దని సమ న్వయ కమిటీ సభ్యులు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చా రు. దీనిపై కొందరు ఉద్దేశ పూర్వకం గా పార్టీని దెబ్బతీయాలన్న సంకల్పంతో పత్రికలకు తప్పు డు సమాచారాన్ని లీకులు ఇవ్వడం సరికాదు అన్నారు. మిడ్జిల్ మండలంలోని ఎంపీ టీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో 100 కు 100% విజయం సాధించి అన్ని స్థానాలు కైవసం చేసు కోవడం జరుగుతుందని మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తంగెళ్ల అ ల్వాల్ రెడ్డి ధీమాను వ్యక్తపరి చారు.

**పార్టీలు మారే లీడర్లకు స్థానం లేదు :** గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంది ఇతర పార్టీలకు వలస వెళ్లిన నాయకులకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరే నైతికత లేదని మిడ్జిల్ మండలం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు. 2018 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో పార్టీ మారిన మాస్ లీడర్ అప్పట్లో ఆ పార్టీ అభ్యర్థులను ఎందుకు గెలిపించుకోలేకపోయారని ప్రశ్నించారు. పార్టీలు మారడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని అవసరమనుకుంటే తగిన బుద్ధి ప్రజలు చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

# వెంకటాపూర్ నిర్వహిస్తా ప్లాట్లపాలెం త్వరగా పూర్తి చేయాలి

## - కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు సూర్య న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తిచేసి త్వరితగతిన కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. నిర్వాసితులకు కేటాయించే స్థలాలను అన్ని రకాల పనులను వేగవంతంగా పూర్తి చేసి నవంబర్ చివరి వరకు నిర్వాసితులకు ప్లాట్లను కేటాయించే విధంగా పనులన్నింటినీ పూర్తి చేయాల న్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, విద్యుత్, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖలఅధికారులు, పాల్గొన్నారు.

**ఎన్నికల అధికారుల శిక్షణలో పాల్గొన్న కలెక్టర్:** కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల పై సమగ్రమైన అవగాహన కలిగివుండాలని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సందేహాలను శిక్షణా కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారుల విధుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిచ్చారు. కార్యక్రమంలో డి.పి.ఓ పార్థసారథి, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, ఎన్నికల శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

# ఆస్ట్రో ల్యాబ్స్ పై

# ఉపాధ్యాయులకు శిక్షణ



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఆస్ట్రో ల్యాబ్ నిర్వహణ పనితీరుపై మంగళవారం ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆస్ట్రో ల్యాబ్స్ ఏర్పాటు చేసిన 5 పాటశాలల్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రైవేట్ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా ఆస్ట్రో ల్యాబ్ వీక్షణకు అవకాశం ఇస్తామని అన్నారు. ప్రస్తుతం ఆస్ట్రో ల్యాబ్స్ ను ప్రభుత్వ మోడల్ బేసిక్ పాఠశాల మహబూబ్ నగర్,జడ్పీ ఎచ్ ఎస్ బాయ్స్ బాదేపల్లి ,జడ్పీ ఎచ్ ఎస్ కోయిలకొండ,వెన్నాచెడ్ మోడల్ పాఠశాల,జడ్పీ ఎచ్ ఎస్ లాల్ కోట్ లో ఏర్పాటుచేశారు. ఈ శిక్షణలో ఢిల్లీ నుంచి వచ్చిన అస్ట్ర ఫిజిక్స్ ఉపాధ్యాయుడు మిశ్రా ఉపాధ్యాయులకు ఈ లాబ్ లో ఉన్న టెలిస్కోప్ మరియు 42 రకాల ప్రయోగాలను వివరించారు. నక్షత్ర శాల మరియు గ్రహాల గురించి ఏ విధంగా ఈ లాబ్ ను ఉయోగించవచ్చు అనే విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ,ప్రధానోపాధ్యాయుడు బాసిత్ పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్, మండల కేంద్రంలో మంగళవారం వాల్మీకి నాయకులు, మహిళలు వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన వాల్మీకి గొప్ప ఋషి అని నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ వాల్మీకి నాయకులు కావలి రాంగోపాల్, కర్నె వేనయ్య, కర్నె సత్యనారాయణ, మెకానిక్ యాదయ్య, కావలి పవన్, కర్నె రాజు, కర్నె బాలస్వామి, అనిల్, రమేష్ టీసీ శేఖర్, కావలి సాయిలు, కర్నె దశరథ, గ్రామ మాజీ సర్పంచ్ విజయకూర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున్ రెడ్డి, మాజీ కోప్షన్ మహమూద్, కొండ జగదీశ్వర్, సత్యనారాయణ రెడ్డి, శంకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రంజిత్ రెడ్డి, మన్నెంకొండ వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నకల్ కృష్ణయ్య, జిల్లా కోశాధికారి కోస్గి సతీష్, రాష్ట్ర నాయకులు పెద్ద నర్సింహా, ఎర్ర నర్సింహా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షికి జలాభిషేకం శోభాయాత్రలో వాల్మీకి కులస్తులు





**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించు కు నీ మంగళవారం వాల్మీకి కులస్తులు తెల్లవారుజామున కృష్ణా నదికి బయలుదేరి అక్కడ పవిత్ర జలాలకు నియామ నిష్టాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జలలను మండల కేంద్రం లోని వాల్మీకి దేవాలయం కు మహిళలు యువకులు చిన్నారులు పెద్ద ఎత్తున శోభాయాత్రతో ఆలయానికి తీసుకువచ్చారు ఆలయంలో పవిత్ర జలాలకు ప్రత్యేక పూజలు చేసి శ్రీ వాల్మీకి మహర్షి కి ఘనంగా జలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వాల్మీకులస్తులు మాట్లాడుతూలి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి జీవితం నిదర్శనమని , మనిషి ఎలా జీవించాలో చెప్పిన మహా కావ్యం.. మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన దివ్య చరిత్ర..రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేళ.. ఆ మహనీయుడిని స్మరించుకుందామన్నారు. అనంతరం వాల్మీకి జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు మహిళలు యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా వాల్మీకి మహర్షి చిత్రపటానికి ఎస్పీ. డి.జానకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ “మహర్షి వాల్మీకి దేశానికి ఆదర్శప్రాయమైన కవి అని,ఆధ్యాత్మిక గురువుగా నిలిచారని, ఆయన రామాయణాన్ని రచించి సత్యం, ధర్మం, న్యాయం, నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటిచెప్పారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో జీవించాలన్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏఓ రుక్మిణి భాయి, ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఆర్ఐ కృష్ణయ్య, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రాయుడు వాల్మీకి మహర్షి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆదర్శ ప్రాయుడు అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం, బోధనలను గౌరవించడానికి వాల్మీకి జయంతిని నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పూల మాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రత్నాకరుడి నుంచి మహర్షి వాల్మీకిగా ఆయన పరివర్తన, వ్యక్తిగత వృద్ధి, విముక్తిని సూచిస్తుందని, ఆయన రామాయణాన్ని సృష్టించిన గొప్ప ఋషి అని కొనియాడారు. వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరెన్నికగల కవి అన్నారు. రామాయణాన్ని రాసిన ఆయనను సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తిస్తారన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని వాల్మీకి జీవిత చరిత్ర చెబుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వర్, శ్రీను, ఎస్. డీ. సీ రాజేందర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, కలెక్టరేట్ ఏ వో జయసుధ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖలీల్, డీపీఆర్ వో ఎం. ఏ. రషీద్, సీపీవో యోగానంద్, వసతి గృహా వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ రోజు టైక్వాండో ఎంపికలు

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్ జి ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అండర్ 14 అండర్ 17 అండర్ 19 టైక్వాండో సెలక్షన్స్ బాల బాలికలకు ఈ రోజే ది ఎస్ ఎ స్టేడియం గ్రౌండ్ లో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ డా శారదా భాయి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అండర్ 14 అండర్ 17 బాయ్స్ ,గర్ల్స్ స్కూల్ బోనఫైడ్ ,ఆధార్ కార్డు జిరాక్స్, నాలుగు ఎలిజిబిటి ఫార్మ్స్ మరియు అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ టెన్త్ క్లాస్ మెమో మరియు బోనఫైడ్ ,ఆధార్ కార్డు జిరాక్స్ నాలుగు ఎలిజిబిలిటీ ఫార్మ్స్ తో ఈ రోజు ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు.

## బీఆర్ఎస్ లో చేరికలు



మాగనూర్ సూర్య న్యూస్ : మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త అశోక్ గౌడ్ రాధిక దంపతులతో పాటు పలువురు నాయకులు మంగళవారం మక్తల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఆనంతరం వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సీఎం కేసీఆర్ అభిమానంతో పార్టీలో చేరిన్నట్లు వారు పేర్కొన్నారు. ఐడిసి మారెప్ప గౌడ్,తాయప్ప, గోపాల్,నవీన్ గౌడ్, తదితరులు పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిజిల్ సాబెన్న,పూల రాములు, పల్లె మారెప్ప,రాజు, లక్ష్మణ్,ఆడివప్ప, వెంకటేష్, నారాయణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మాగనూర్ సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా మాగనూర్ మండల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో జర్నలిస్టులు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు రాజు, నూతన అధ్యక్షుడిగా దండు రాము, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కార్యదర్శిగా శివ, ఉపాధ్యక్షులుగా సగరం రాజు, నరేష్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారుడుగా చంద్రశేఖర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ప్రహ్లాద్ రెడ్డి, నాగేష్, కథలప్ప, రమేష్ గౌడ్, ఆంజనేయులు, అశోక్, భాస్కర్ తో పాటు తదితరులను ఎన్నుకున్నారు. ఆనంతరం నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## సి ఎం కు చిత్తశుద్ది ఉంటే మద్దూరు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

- జిహాదీ తాజుద్దీన్, యాసీన్ లను వెంటనే అరెస్ట్ చేయాలి
- లేకపోతే సిఎం ఇంటిని,డిజిపి ఆఫీస్ ముట్టడిస్తాం
- ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మద్దూరు మండ లంలో ఇస్లామిక్ ఉగ్రవాదుల అరాచకాలకు ఒక గిరిజన యువకుడు వారి బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను అని సూసైడ్ నోట్ రాసిన ఘటనపై నియోజకవర్గ ఎమ్మెల్యే గా సి ఎం రేవంత్ రెడ్డి స్పందించి సమగ్ర విచారణ జరిపి నీజాలను నిగ్గు తేల్చాలని బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్యాణ నాయక్ డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ తో కలిసిమంగళవా రం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మద్దూరు మండల కేంద్రం లో ఇస్లామిక్ వాదులు అరాచ కాలు సృష్టిస్తున్నారని అన్నారు.అందుకు తాజొద్ది న్,యాసిన్ అనే వారు వ్యాపా రం నిర్వహిస్తు అపులు ఇస్తా మని ఎరవేస్తూ అమాయక వ్యక్తులను వలలో వేసుకుం టున్నారని అన్నారు.వాటి వలలో చిక్కి అప్పు ఇవ్వకుంయ డానే అప్పు ఇచ్చినట్లు సంతకాలు చేయించుకుని డబ్బుల కోసం వేదిస్తు వారితో బంగారం నాణేలు ఉన్నాయి అక్కడి నుంచి తీసుకువస్తే మీకు కొన్ని నాజరానగా ఇస్తామని ఆశ చూపి నాఖిలి నాణేలు ఇస్తు మోసం చేస్తూనే వారిని చిత్రహింసలకు గురి చేస్తూ న్నట్లు తెలిపారు. మతం మారాలని మీతో పాటు మీ కుటుంబ సభ్యులంతా మతం మారాలని వత్తిడి చేస్తున్నార నీ మతం మారితే పాకిస్తాన్ నుంచి వచ్చే డబ్బులతో మీకు నెలకు 2 లక్షల వరకు ఇస్తామని వలవెస్తు మరోపక్క హిస్తు పట్లావాత్ రమేష్ సూసైడ్ నోట్ రాస్తూ కనిపించకుండా పోయాడని తెలిపారు ఇదివరకు రాంచంద్రప్ప వారి వత్తిడితో మృతి చెందాడని పేర్కొన్నా రనితెలిపారు.రాంచంద్రప్ప,తాజొడ్డిన్ ఫోన్లను సీజ్ చేసి పరిశీలిస్తే వాస్తవాలు బయట పడతాయని సూసైడ్ నోట్ లో తెలిపాడని అన్నారు. అయి నప్పటికీ ఇప్పటి వరకు పోలీ సులు ఎలాంటి విచారణ చేయడం లేదని అన్నారు. సమగ్ర విచారణ జరిపి వాస్త వాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.ఇస్లామిక్ ఉగ్రవాద చర్యలు శృతి మించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాజొడ్డిన్,యాసిన్ కాంగ్రెస్ నాయకులతో అంటగాగు తున్న ఆరోపణలు ఉన్నాయ ని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ముఖ్యమంత్రి తన నియోజక వర్గంలో జరుగు తున్న ఇలాంటి దారుణాలను పోలీసులచే అరికట్టి నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.లేకపోతే సిఎం ఇంటిని డిజిపి ఆఫీస్ ను ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై ఐదు గొర్రెలు మృతి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని రామగిరి గ్రామ శివారులో సోమవారం సాయంత్రం సీతారామ చంద్రస్వామి దేవాలయం ఎదురుగా తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన వాడాల హనుమంత్ గొర్రెలను మేపుతుండగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ గురై ఐదు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఆ గొర్రెల విలువ సుమారు 70 వేల వరకు ఉంటుందని గొర్రెల యజమాని వాడాల హనుమంత్ తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తమ గొర్రెలు చని పోయాయని బాధితుడు వాపోయాడు, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ వద్ద కంచెను ఏర్పాటు చేయాలని, బాధితులనికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరారు.

## భౌతికకాయానికి నివాళులుఅర్పించిన బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పార్చర్ల గ్రామంలో గౌని నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందాడు వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం, అంత్యక్రియల ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సాయాన్ని అందజేశారు. వీరి వెంట, వెంకటేశ్వర రెడ్డి,కోటేష్, రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,శేఖర్ నాయుడు, అంజి, తిరుమలేష్, నరసింహులు, ఆంజనేయులు మరియు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ఘటనను ఖండించిన న్యాయవాదులు..



**కోస్గి సూర్య న్యూస్:** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు బీఆర్ గావాయ్ పై జరిగిన దాడి యత్నం పట్ల కోస్గి బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. మంగళవారం కోస్గి బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలు అత్యంత విచారకరమని అన్నారు. న్యాయవాదులపై అనేక చోట్ల దాడులు జరగడం న్యాయ వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. సాక్షాతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఆగంతకుడు దాడి చేసే విదంగా ప్రవర్తించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గందె ఓంప్రకాష్, కార్యదర్శి శకనప్ప, రాజలింగం, మురళి,, తాజ్ ఖాన్, రాజు, మల్లేష్, భీమేష్ పాల్గొన్నారు.

## స్థానికంలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి భాజపా



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డోకూర్ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కోసం ఒక సైనికుడిగా పోరాటం చేస్తూ కార్యకర్తలు ప్రజాప్రతినిధులుగా గెలిపించుకుంటామని మరికల్ మండలంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు. ఇట్టి సమావేశంలో బిజెపి ఎంపీటీసీ స్థానాల కోసం అభ్యర్థుల నుంచి అభ్యర్థనలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్. ప్రధాన కార్యదర్శి పోలమోని రమేష్. సురేందర్ గౌడ్. భాజపా సీనియర్ నాయకులు వై డి గుప్త. మోహన్ రెడ్డి. చిన్న కుర్మన్న. తిరుపతిరెడ్డి. సీమ శివకుమార్. రాజేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగా పోటీలకు పయనమైన క్రీడాకారులు



**పాలమూరు సూర్య న్యూస్:** రేపటినుండి 12వ తేదీ వరకు మైసూర్ లోని శ్రీ గణపతి సచ్చిదానంద సరస్వతి ఆశ్రమంలో సీనియర్స్ విభాగంలో జరగనున్న జాతీయస్థాయి యోగాసన క్రీడా పోటీలకు గుమ్మడి జిల్లా యోగ క్రీడాకారులు మంగళవారం పయనం అయ్యారు. రాష్ట్ర యోగాసనా క్రీడా సంఘం అధ్యక్షులు ఇన్చార్జి కార్యదర్శులు ఎస్ఎన్ రెడ్డి, సిద్ధారెడ్డి, ఉమ్మడి జిల్లా యోగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే రాములు ఆర్. బాలరాజు క్రీడాకారులను అభినందించారు. జాతీయస్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. పోటీల్లో క్రీడాకారులు కావేరి, బి.స్వప్న, సాగర్,ఆకాష్, బాలమణి, వెంకటేష్ పాల్గొననున్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తూ నిరసనలు










**పాలమూరు సూర్య న్యూస్:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజెఐ జస్టిస్ బీ ఆర్ గవాయి పై షూ తో దాడి యత్నం చేయడం పట్ల మంగళవారం పలు ప్రజాసంఘాలు, యువజన సంఘాలు, కుల సంఘాలు ధర్నా చేపట్టి నిరసన తెలిపాయి. సీజేఐ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన మనువాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

**డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన:** భారత ప్రజాతంత్ర యోజన సమాఖ్య ( డివైఎఫ్ఐ )జిల్లా కన్వీనర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో నగరంలోని న్యూటౌన్లో యువకులు విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజేఐ బిఆర్ గవాయిపై బూటు విసిరి దాడి చేసి,అవమానించిన మతోన్మాద న్యాయవాది రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి దాడి న్యాయవ్యవస్థకు మాయని మచ్చ అని,ఈ ఘటనను యావత్తు దేశం తీవ్రంగా పరిగణించాలన్నారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ 11 ఏళ్లలో న్యాయవ్యవస్థతోపాటు వ్యవస్థలపై బిజెపి ఆర్ఎస్ఎస్ మతతత్వ, మతోన్మాద దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని, న్యాయమూర్తులకు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు.

**తెలంగాణ విద్యుత్తు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో:** చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా భూషణ్ రామకృష్ణ గవాయ పై జరిగిన దాడి కి నిరసనగా మంగళవారం వందలాదిమంది తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టి ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్ మింట్ కాంపౌండ్ సంక్షేమ సంఘం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. సీజేఐ పై దాడి కాదని దేశ రాజ్యాంగం పై దాడి అని అభివర్ణించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మేడి రమేష్, కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ బాబు, శ్రీ బీచుపల్లి, మహబూబ్నగర్ జిల్లా రీజినల్ సెక్రెటరీ గంగాధర్, రీజినల్ అధ్యక్షులు నారాయణ నాయక్, హుస్సేన్, రామకృష్ణ, తిరుపతయ్య,వెంకట రాములు, వెంకటన్న,గోవింద్, వెంకటన్న పాల్గొన్నారు.

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో :** భారత దేశ అత్యున్నత న్యాస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని తీవ్రంగా ఖండిస్తు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల మాణిక్యం రాజు, ఎం కురుమయ్యలు మాట్లాడుతూ ఈ దాడి భారత రాజ్యాంగంపై, దళిత సమాజం పైన జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలికి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగా చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం,దేవుళ్ళు,సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ ఎస్ ఎస్, బీజేపీ లు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సే ను పూజించాలని చెప్పే భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులు పెరిగి దాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు మనోహర్,నాగరాజు, టౌన్ నాయకులు పాప గళ్ళ రాజు, ఉదయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, భాస్కర్ పాల్గొన్నారు

**న్యాయ వాది రాకేష్ కిషోర్ పై కఠిన చర్య లు తీసుకోవాలి : డీటీ ఎఫ్**


సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై చెప్పుతో దాడి చేసిన న్యాయవాది రాకే కిషోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై సోమవారం కోర్టు హాల్లోనే రాకేష్ కిషోర్ అనే న్యాయవాది బూటు విసరడం చాలా శోచనీయమని,దేశ చరిత్రలో కనివిని ఎరుగని దుశ్చర్య అని, ప్రజాస్వామ వాదులు అందరూ ఖండించాలని,లాయర్ రాకేష్ కిషోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని,సంఘటనకు కారణమైన వారందరినీ శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

న్యాయవ్యవస్థ పైకి జరిగిన దాడి గా భావించాలి

**– బి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై న్యాయ శాస్త్రం చదివిన న్యాయ విలువలు తీసిన న్యాయవాది రాకేష్ కిషోర్ జరిపిన దాడి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి కాదని, అది పూర్తిగా న్యాయవ్యవస్థపై దాడిగా పరిగణించాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య ప్రకటనలో పేర్కొన్నారు. సనాతనం పేరుతో మనువాదులు చేస్తున్న కుట్రలు దాడులు, ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగానికి ప్రమాదంగా మారుతున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. గోవు పేరుతో, దేవుని పేరుతో,రకరకాల మతవిశ్వాసాల పేరుతో మానవత్వం మరిచి మరిచిపోతున్నారని,మనిషిని మనిషిగా గౌరవించకుండా రాక్షసులుగా ప్రవర్తిస్తూ దాడికి పాల్పడుతున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగే ఇలాంటి చర్యలను అడ్డుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని,దేశ ప్రజలకు ధైర్యాన్ని కలిగించి సామరస్య పూర్వమైన వాతావరణాన్ని పెంపొందించాలని ప్రకటనలో కోరారు.

**రాజ్యాంగం పై దాడి :** తెలంగాణ మాల మహానాడు జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మంత్రి నర్సింహయ్య మాట్లాడుతూ సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి రాజ్యాంగం పై దాడిగా భావిస్తున్నామని,ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఒక దళిత ప్రధాన న్యాయమూర్తి పై దాడి యత్నం దుర్మార్గం అన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా ఈ దాడియత్నాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. దాడియత్నానికి ప్రయత్నించిన రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కంచిమీ గోపాల్, రాష్ట్ర నాయకులు డబ్బా రాములు, పాల్గొన్నారు.

# పియులో మహర్షి వాల్మీకి జయంతి నిర్వహణ



**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో మహర్షి వాల్మీకి జయంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు పాల్గొన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ,భారత సాహిత్యంలో "ఆదికవి"గా ప్రసిద్ధి పొందిన వాల్మీకి మహర్షి పేరు ప్రతి భారతీయుని హృదయంలో అక్షరాలా చెక్కుకుపోయింది. ఆయన రచించిన రామాయణం కేవలం ఒక ఇతిహాసం మాత్రమే కాదు ు అది జీవన మార్గదర్శి, నీతి, ధర్మం, సత్యం, కర్తవ్యబోధను చెప్పే మహాగ్రంథం అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది. ఆయన మొదట ఒక సాధారణ వేటగాడు ు రత్నాకరుడు అన్నారు. కానీ ఒక ఋషి ఉపదేశంతో, తపస్సుతో, ఆత్మాన్వేషణతో ఆయన మహర్షిగా మారారని గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో కూడా వాల్మీకి సందేశం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది. నేటి యువత, ముఖ్యంగా మీరు విశ్వవిద్యాలయ విద్యార్థులు సమాజానికి దిశానిర్దేశం చేసే భవిష్యత్తు నాయకులన్నారు. ఈ కార్యక్రమంలోరిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి రమేష్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,అక్కడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎం చంద్ర కిరణ్, యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ సిహెచ్ రవికాంత్, ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు యూనివర్సిటీ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ ఎస్ రవికుమార్, జ్ఞానేశ్వర్, డాక్టర్ వి విజయభాస్కర్, డాక్టర్ ఎం వెంకటేష్, ఆర్ రవీందర్ సూపరింటెండెంట్ పాలమూరు విశ్వవిద్యాలయం మరియు బోధన మరియు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## సీజేఐ బీఆర్ గవాయిపై దాడిని ఖండించండి-ఎస్ ఎఫ్ ఐ డిమాండ్




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై బూటు విసిరిన చర్యను భారత విద్యార్థి ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి భరత్ తెలిపారు. మంగళవారం న్యూ టౌన్ చౌరస్తాలో కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ .సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌లో నమోదు చేసుకున్న న్యాయవాదిని అరెస్టు చేసిన సంబంధిత న్యాయవాదిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బహిరంగ కోర్టు గదిలో సీజేఐ గవాయ్ పై బూటు విసిరి, సనాతన ధర్మానికి మద్దతుగా నినాదాలు చేయడం అత్యంత దిగ్భ్రాంతికరం మరియు దురదృష్టకరం అన్నారు.కులతత్వం, మనువాదం మరియు మతతత్వ ఆలోచనలను ప్రోత్సహించే బిజెపి ముఖ్యమంత్రులు, మంత్రులు మరియు నాయకుల ఇటీవలి వ్యాఖ్యలు అటువంటి చర్యలకు మరింత బలం చేకూర్చాయని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్, ఉపాధ్యక్షులు రమేష్, నందు, కమిటీ సభ్యులు సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

## వికేర్ సీడ్స్ వ్యవసాయ ప్రైవేట్ ప్రాసెసింగ్ కేంద్రంలో ఐటీ సోదాలు.

**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అల్లంపూర్ చౌరస్తా సమీపం లోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న వికేర్ సీడ్స్ వ్యవసాయ ప్రైవేట్ ప్రాసెసింగ్ కేంద్రంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. రాష్ట్రంలోని పప్పు దినుసులు, హోల్సేల్, వ్యాపారుల ఇళ్లల్లో ఐటీ దాడుల నేపథ్యంలో... ఉండవల్లి సమీపంలోని వి.కేర్ సీడ్స్ కంపెనీలో పప్పు దినుసులపై.. పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగినట్లుగా.. ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. మీడియాను అనుమతించని పోలీసులు.. సంస్థ యజమానులు సిబ్బంది ఫోన్లను.. స్వాధీనం చేసుకున్న ఐటీ శాఖ అధికారులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం లోని ఉండవల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో మూల రామాయణ రచయిత, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని లోకానికి చాటిన ఆ మహా పురుషుని జయంతి అని అన్నారు. వాల్మీకి జయంతి జరుపుతున్నందుకు సంతోషంగా ఉందని ఆదర్శ జీవితాన్ని గడపడానికి మానవులు ఆచరించాల్సిన ధర్మాలన్నిటినీ శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందుపరచిన ఆదికవి వాల్మీకి జయంతిని సాంస్కృతిక ఉత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని నీల హళ్లి గ్రామంలో మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి బోయలు తోపాటు గ్రామంలోని ప్రజలు శ్రీ వాల్మీకి జయంతి పండగను ఘనంగా జరుపుకున్నారు.మహర్షి శ్రీ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి బోయలకు మహర్షి శ్రీ వాల్మీకి జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను పారద్రోయాలి

**- ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం. హృదయరాజు.**

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మూఢ నమ్మకాలను పారద్రోయాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం. హృదయరాజు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కో- ఎడ్యుకేషన్ గద్వాల ఆధ్వర్యంలో గుంటిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 1మరియు 2 శీతాకాల శిబిరాలను ఆయన సందర్శించి హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజల్లో మూఢనమ్మకాలు ఎక్కువగా ఉంటాయని వాటిని పారద్రోలాలని అక్షరాస్యత పెంచుటకు చైతన్యవంతం చేయాలన్నారు. గ్రామ వాలంటీర్ గా గ్రామాలలోని ప్రజల స్థితిగతులు తెలుసుకోవాలని బాల్యవివాహాలు చేసుకోరాదని వాటి వల్ల అమ్మాయిలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఇలాంటి విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అలాగే శిబిరాల్లో పాల్గొన్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. వీరన్న ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బోరవెల్లి పవన్ కుమార్, వీరేశం, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మమార్గాన్ని చూపిన ఆదికవి మహర్షి వాల్మీకి

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** భారతీయ వ్యాయామములో ఆది కావ్యమైన రామాయణాన్ని సంస్కృతంలో రచించి, ధర్మ మార్గాన్ని చూపిన మహర్షి వాల్మీకి అని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా ధరూర్ మండలంలోని ద్యాగదొడ్డి, నీలహళ్లి ర్యాలంపాడు,కె.టి.దొడ్డి మండలంలోని పాతపాలెం, నందిన్నె,చింతలకుంట,గట్టు మండలంలోని రాయపురం మల్దకల్ మండలం ఉలిగేపల్లె గ్రామాల్లో మహర్షి వాల్మీకి విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వాల్మీకి అనే రుషి వాల్మీకి రామాయణం అనే మహాకావ్యాన్ని రచించాడని, వాల్మీకి తన ఆశ్రమంలో సీతకు ఆశ్రయం కల్పించి, ఆమె కుమారులైన కుశ,లవులకు రామాయణాన్ని బోధించాడని తెలిపారు. అలాగే వాల్మీకి రామాయణం సంస్కృతంలో రాసిన మొట్ట మొదటి కావ్యమని, వాల్మీకి జయంతిని పురాతన హిందూ ఇతిహాసం రామాయణాన్ని రచించినందుకు గుర్తుగా వాల్మీకి జయంతిని జరుపుకుంటారని అన్నారు. ఒకసారి నారద మహర్షి అతన్ని దారిలో ఆపి, అతన్ని రామ అనే మంత్రాన్ని జపించమని కోరగా ఆ మంత్రాన్ని జపించడం వల్ల, ఒక పుట్ట వాల్మీకం అతనిపై పెరిగి, అతడు దాని నుండి బయటకు వచ్చి వాల్మీకి అయ్యాడని తరువాత అతను శ్రీరాముని జీవితాన్ని రామాయణం అనే మహాకావ్యంగా రాశాడని అందుకోసం ఆదికవిగా పిలుస్తారని ఆయన సేవలను కొనియాడారు. ధర్మ మార్గాన్ని చూపిన ఆదికవి మహర్షి వాల్మీకిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని





కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా నాయకులు వెంకట్రాములు,జమ్మన్న, ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల నాయకులు అడివి ఆంజనేయులు మునెప్ప, రాము, మల్దకల్, నాగేష్,గోపాల్, సుదర్శన్, విజయ్, ఆంజనేయులు, పరశురాముడు, మహానంది, లక్ష్మన్న, భూపతి నాయుడు,గొర్ల తిమ్మప్ప,ఆశన్న, నేతన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**- హాజరైన కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి రాజగోపాల్**

**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండలం ముండ్లదిన్నే గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి గుడి వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి అలంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని "మహర్షి వాల్మీకి" విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజగోపాల్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి గారు భారతీయ సంస్కృతిలో అమూల్యమైన స్థానం పొందిన మహాముని. ఆయన రచించిన రామాయణం మనకు ధర్మం, సత్యం, సేవ, మరియు నీతిని బోధించింది. సామాజిక న్యాయం, సమానత్వం, మరియు మానవతా విలువలను ప్రతి మనిషి జీవితంలో స్థిరపరిచే మార్గాన్ని ఆయన చూపించారు. వాల్మీకి మహర్షి ఆలోచనలు ఇప్పటికీ సమాజానికి వెలుగునిచ్చే దీపస్తంభంలా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి రాజోలి మండల అధ్యక్షులు శశి కుమార్ వడ్డేపల్లి మండలం మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు నర్సింహులు ముండ్ల దిన్నె గ్రామ బూత్ అధ్యక్షులు మధు మహేష్ మరియు వాల్మీకి సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మాలన్నిటిని శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందపరిచిన ఆదికవి వాల్మీకి

### వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి





**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ధ్యాగదొడ్డి, ఉప్పేర్, మన్నపురం గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులు అర్పించిన జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి అనంతరం ధ్యాగదొడ్డి, గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు ,కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు డికె. స్నిగ్ధా రెడ్డి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్రా రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకరేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,ధరూర్ మండల అధ్యక్షుడు తిమ్మా రెడ్డి, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, రఘు గౌడ్ ,యువ రాజ్ తదితరులు ఉన్నారు.

## మహనీయుల చరిత్రను చాటి చెప్పాలి

### యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల, సూర్య న్యూస్:** మహనీయుల జీవితచరిత్ర, వారి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు చేరేవిధంగా చాటిచెప్పడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద వచ్చని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. మంగళవారం ధారారం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కావ్యం రామాయణాన్ని మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. సమాజానికి విలువలను అందించిన మహోన్నత గ్రంథం రామాయణమని అన్నారు. వాల్మీకి మహర్షి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కల్మశంలేని జీవితం గడిపేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదావత్ దస్తగిరి, వాల్మీకి సంఘం నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథ నాయక్

### కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్

### కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలోని వెనచెర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, నెలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ రెండు సంవత్సరాలు గడిచినా ఆ హామీలను అమలు చేయకపోవడం నిరాశాజనకమని అన్నారు.దశరథ నాయక్ తెలిపారు, ఆశా వర్కర్లపై నిర్బంధాలు పెంచడం, తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.ఆశా వర్కర్లు పనిచేయడం లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదు. వారే గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) కూడా ఆశా వర్కర్ల సేవలను గుర్తించింది. అలాంటి వర్కర్లను ప్రోత్సహించాల్సింది పోయి నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం, అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్ వేతనం, రూ.1.50 లక్షల గ్రాట్యుటీ, 180 రోజుల ప్రసూతి సెలవు కల్పిస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఇంతవరకు హామీలు అమలు చేయకపోవడం అర్ధరహితమని పేర్కొన్నారు.లక్షల రూపాయల జీతాలతో ఉన్న ఉన్నతాధికారులు ఉన్నా, ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వడం లేదు. ఇది సామాజిక అసమానతకు ఉదాహరణ, అని దశరథ నాయక్ విమర్శించారు. ఆశా వర్కర్లకు లెప్రసీ, ఎలక్షన్ డ్యూటీలకు సంబంధించిన బకాయిలు, అలాగే కరోనా రిస్క్ అలవెన్స్ ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు అన్నపూర్ణ, యూనియన్ నాయకులు శారద, సంతోషి, వనిత, రోజా, లలిత, రేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరులో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు వాల్మీకి భవనం నందు ఘనంగా నిర్వహించారు. ధర్మ పాలకుడు శ్రీరాముడి చరితను పరమపవిత్ర ఇతిహాసమైన రామాయణ మహాకావ్యం ద్వారా జగతికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని ముందుగా వాల్మీకి భవనం నందు వాల్మీకి మహర్షికి పూజలు చేశారు. తదనానంతరం కొన్నూరు గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో 256 ర్యాంకు సాధించిన భవ్యను అభినందించిన యాదవ సంఘం సభ్యులు



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వరలక్ష్మి హుస్సేనయ్య దంపతుల కూతురు భవ్య ఇటీవలే వెలువడిన నీట్ ఫలితాలలో 256 ర్యాంకు సాధించిన భవ్యను మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేశి పెంటన్న యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సోదరులందరూ కలిసి హుస్సేనయ్య ఇంటికి వెళ్లి భవ్య ను శాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. నీట్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి 256 ర్యాంక్ సాధించింది. మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు లభించింది. ఈ ఫలితం ఆమె కృషి, పట్టుదల, నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది. భవ్య చిన్ననాటి నుంచే వైద్యవృత్తి పట్ల ఆసక్తి చూపుతూ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగింది. ప్రతిరోజూ క్రమబద్ధమైన చదువు, కష్టసాధనతో తన కలను సాకారం చేసుకుంది. తల్లిదండ్రులు వరలక్ష్మి హుస్సేనయ్య ఆమెకు అండగా నిలిచి, ప్రతి దశలో ప్రోత్సాహం అందించారు. భవ్య సాధించిన ఈ గొప్ప విజయాన్ని పురస్కరించుకుని గ్రామంలో యాదవ సంఘం పెద్దలు, స్నేహితులు, బంధువులు, స్థానిక ప్రముఖులు భవ్యకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకొండన్న యాదవ్, అడ్వకేట్ రాములు యాదవ్, బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్, కదిరే సాయిలు యాదవ్, ముంత సాయిలు యాదవ్, ఉషాన్న తిమ్మన్న, ముంత రామకృష్ణ, హోటల్ కురుమూర్తి, శంకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దొడగుంటపల్లి లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి



**పెద్దమందడి సూర్య న్యూస్ :** మహర్షి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు సద్గుణ పురుషోత్తముడు శ్రీ సీతారాముని చరిత్రాన్ని ప్రపంచానికి తెలియజేసి, రామాయణ మహాకావ్యంతో సకల మానవాళికి సత్యం, ధర్మం, సద్గుణం అనే అశేష వారసత్వాన్ని అందించిన మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మనం ఆత్మీయఅభినందనలు తెలుపుకుంటున్నాము.ఈ మహానుభావుల ఆలోచనలు, జీవిత పాఠాలు మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తూ, సమాజంలో సద్గుణాలను పెంపొందించాలి.అని ఆశిస్తూ ఈ కార్యక్రమంలో గ్రామ వాల్మీకి కమ్యూనిటీ ఆహ్వానం మేరకు వాల్మీకి జయంతి వేడుకకుహాజరైన గ్రామపెద్దలు, నాయకులు, కె. వెంకటేశ్వర్ రెడ్డి,కె. సుదర్శన్,కొమ్ము చెన్నయ్య,పి.సురేష్ కె.పవన్, వడ్లభాను, డి.రాజు, కె.బాలకృష్ణ, నాగన్న, వాల్మీకి కమ్యూనిటీ నుండిఎం జానయ్య, ఏం బాలస్వామి, గూపని వెంకటేష్, గూపని నరసింహ, గూపని కురుమూర్తి, మధు,టీ. భాను,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పీర్ల చావిడిలో పీర్లు,వెండి ఆభరణాలు చోరీ

- డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం బృందలతో గాలింపు చర్యలు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ వేంకటేశ్వర రావు





**చిన్నంబావి సూర్య:** దుండగులు పీర్ల చావిడిలో పీర్లను, దాదాపు 14 కిలోల వెండి ఆభరణాలను చోరీ చేశారు. వివరాలలోకి వెలితే చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో పీర్ల చావిడి ముందర ఊడ్చుడానికి వచ్చిన మహిళ చావిడి తాళం తీసి తలుపు తెరిచి ఉండటం గమనించి గ్రామస్థులకు విషయం చెప్పగా వెంటనే పోలిస్ లకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలిస్ లు డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం బృందాలను రప్పించి గాలింపు చేపట్టారు. సిసి కెమెరాలను పరిశీలించి పీర్ల చావిడిలో తరుచుగా వెళ్లే వారి ఫింగర్ ప్రింట్స్ తీసుకొని ఫోరెన్సిక్ కు పంపించారు. సాయంత్రం ఘటన స్థలాన్ని డిఎస్పీ వేంకటేశ్వర రావు,సిఐ కృష్ణ పరిశీలించారు అనంతరం అనుమానాస్పదంగా ఉన్న వారిని స్టేషన్ కు పిలిచి విచారణ చేస్తున్నామని అని అన్నారు.

## కెవిపిఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**మదనపురం సూర్య:** మదనపురం మండల కమిటీ ఆధ్వర్యంలో కెవిపిఎస్ 28 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు మాట్లాడుతూ సిజెఐ బిఆర్ గవాయిపై బూటుతో జరిగిన దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడి సుప్రీంకోర్టు ఆవరణలోనే ఆర్ఎస్ఎస్ ముసుగులోని అరాచక న్యాయవాది కాలి బూటు విసిరి దాడి చేసిన ఘటనను ఖండిస్తూ... నిరసన వ్యక్తం తెలపడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో కుల నిర్మూలన ఆత్మగౌరవం సమానత్వం అనే నినాదంతో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందని ఆయన అన్నార అంతేకాకుండా 1998 అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి సందర్భంగా ఏర్పడిన ఈ సంఘం 2500 మంది కార్యకర్తలతో సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు సర్వేలు నిర్వహించింది. ఈ యొక్క సర్వేలలో సుమారుగా 129 రకాల వివక్షత రూపాలను వెలికి తీసి అప్పుడు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పున్నయ్య కమిషన్ ద్వారా ఒక నివేదికని సమర్పించడం జరిగింది. ఆవేదికలో హొటల్లో రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండ ,దగ్గరకి దళితులని రానివ్వకుండా అలాగే అంటరాని, వాడివని ఊరు చివర కుల బహిష్కరణలు, గ్రామ బహిష్కరణలు, దేవాలయ ప్రవేశాలు, మంచినీళ్ళ బావిలో నీళ్లు ,ఇవ్వకపోవడం లాంటి అనేక సమస్యలని పున్నయ్యకమిషన్లో పేర్కొని వాటిపై సరియైన చట్టం తీసుకొని ఎక్కడ ఎలాంటి సమస్య జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని కమిషన్ లో పేర్కొనడం జరిగింది. వాటితో పాటు ఇప్పటికీ అనేక రకాల కుల వివేక్షత రూపాలు కొనసాగుతూనే ఉన్నాయి 78 సంవత్సరాల భారత రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమికమైన హక్కులను కూడా కాలరాస్తున్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ ఇవ్వకపోవడం రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం ఎక్కువ గా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో దళితులపై అత్యాచారాలు, దాడులు, కుల బహిష్కరణలు, గ్రామ బహిష్కరణలు, మతోన్మాద మూకల దాడులు, అనునిత్యం గంటకు 15 మంది పైన దాడులు జరుగుతూనే ఉన్నాయి అనిఈ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అక్టోబర్ 2 నుండి 8 వరకు ఆవిర్భావ దినోత్సవం జరపాలని అలాగే సామాజిక ప్రస్థాన వేడుకలు జరపాలనిలి భవిష్యత్తులో దళితులపై జరుగుతున్న వివక్షత రూపాల పై ఆందోళన పోరాటాలను ఉధృతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు. గుండె నారాయణ, మండల, నాయకులు, చింత కుంట శ్రీనివాసులు, చీర్ల ప్రసాద్ ,సుధాకర్, మొగిలి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు .జగదీష్ మదనపురం మాజీ సర్పంచ్. వేమన మైనార్టీ మండల నాయకులు. రావుఫ్.రహీం. గ్రామ పంచాయతీ కార్మికులు. అమలి కార్మికులు. తదితరులు పాల్గొన్నారు.

## టెట్టు నుండి మినహాయింపు కోసం ప్రభుత్వం రివ్యూ పిటిషన్ చేయాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ ( టెట్ )పై సుప్రీంకోర్టు తీర్పు ఉత్తర్వులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రివ్యూ పిటిషన్లు వేయాలని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు డిమాండ్ చేశారు, మంగళవారం మండలంలోని ఆలేరు, గౌ రెడ్డి పల్లి, పెద్దూరు, బొపల్లి, మదనాపురం, వట్టిపల్లి తండా, తదితర పాఠశాలలను సందర్శించి ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాలిట చెట్టు ఆందోళనకరంగా మారిందని ఆరోపించారు, ప్రభుత్వాలు ఎన్ సి టి ఈ మార్గదర్శకాలను తగిన విధంగా సవరించాలన్నారు, 2010 కంటే ముందుగా నియామకమైన ఉపాధ్యాయులను విధిగా మినహాయించి విద్యాహక్కు చట్టం సరి చేయాలని చెప్పారు, మండల అధ్యక్ష కార్యదర్శులు విశ్వేశ్వర్ రెడ్డి జహంగీర్ భాష రాష్ట్ర కన్వీనర్ రఘురాం రెడ్డి, నాయకులు చెన్నయ్య, కృష్ణయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్**




**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ అన్నారు ఒకరిని హేళనగా మాట్లాడేముందు నువ్వేలా ఉన్నవో చూసుకొని మాట్లాడాలన్నారు ప్రజాసేవలో నిష్టతో ఉన్న దళిత మంత్రిపై ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి తగనిది అన్నారు ఇది కేవలం వ్యక్తిగత దూషణ కాదు, దళిత వర్గాల, మాదిగ సమాజం ఆత్మగౌరవంపై నేరుగా దాడి అని తీవ్రంగా విమర్శించారు పొన్నం ప్రభాకర్ వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలి అలా చేయకపోతే మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రజాస్వామ్య ఆందోళనలు ప్రారంభిస్తుందని మహేష్ స్పష్టం చేశారు రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య మర్యాదలు పాటించాలి. దళిత మంత్రులను, మాదిగ వర్గ నాయకులను అవమానించే విదంగా మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు కార్యక్రమంలో నాయకులు కొయ్యల భారత్, రమేష్, రాజు, సంపత్, మాదిగ విద్యార్థినిలు ఐశ్వర్య,నందిని శృతి,తదితరులు పాల్గొన్నారు.

## వయ్యారి భామ కలుపు మొక్క పంటలను నాశనం చేస్తుంది



**బిజినపల్లి సూర్య న్యూస్ :** పంటలలో వేపుగా పెరిగే వయ్యారిభామ అనే కలుపు మొక్క పంటలను ఎంతో నాశనం చేస్తుందని రావేఫ్ విద్యార్థినిలు రైతులకు అవగాహన కల్పించారు మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో మంగళవారం రావే విద్యార్థులు వయ్యారిభామ వలన జరిగే నష్టాల గురించి రైతులకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయ్యారి భామ కలుపు మొక్క పంటల పెరుగుదలను అడ్డుకుంటుందని నేలలోని నీరు పోషకాలు కాంతి ఎక్కువగా పీల్చుకొని పంట దిగుబడి తగ్గిస్తుందని తెలిపారు అదేవిధంగా మానవాళికి కూడా హాని జరుగుతుందని చర్మ అలర్జీ కళ్ళు ఎర్రబారటం శ్వాసకోశ సమస్యలు వస్తాయని పశువులపై కూడా ఈ మొక్కలు ప్రభావం చూపుతాయని తెలిపారు వాటి నివారణకు చర్యలు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు లావణ్య వర్ష శివాని సృజన నందిని వెన్నెల నమిత తోపాటు రైతులు పాల్గొన్నారు.

## జాబ్ డ్రైవ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి-పియూ విసిజి ఎన్ శ్రీనివాస్

**- పురుష అభ్యర్థులనుండి దరఖాస్తుల ఆహ్వానం**

**- వివరాలకు 9849445877 కు సంప్రదించవచ్చు**

**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రెస్ మీట్ లో పాలమూరు విశ్వవిలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ,తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఇంటెన్సిప్ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల భాగంగా బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో అక్టోబర్ 11 న ఉదయం 10:00 గంటల నుండి పాలమూరు విశ్వవిద్యాలయము మహబూబ్నగర్ లో పురుష అభ్యర్థులకే ప్రత్యేకంగా మెగా క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ మరియు బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మధ్య 2025 ఫిబ్రవరి 8న ఒక చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరిందని గుర్తుచేశారు.దీని ద్వారా ఫార్మా రంగంలో ఉన్న నైపుణ్యా లోటును తగ్గించి, పరిశ్రమకు అనుకున్న కోర్సులు మరియు శిక్షణ కార్యక్రమాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు ఫార్మా తయారీ పరిశోధన మరియు అభివృద్ధి క్వాలిటీ కంట్రోల్ మరియు పర్యావరణ నిర్వహణ వంటి రంగాల్లో ప్రాక్టికల్ జ్ఞానము మరియు నైపుణ్యాలు పొందే అవకాశాన్ని కల్పిస్తుంది అని ప్రొఫెసర్ శ్రీనివాస్ అన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 8 ఫార్మా మరియు బల్క్ డ్రగ్ కంపెనీలను ప్రాతినిధ్యం వహించే బి డి ఎం ఎ ఐ , ఈ ఒప్పందం ఆధారంగా రాష్ట్ర యువతకు 320 ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చింది. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ కి 2021 నుండి 2025 బ్యాచ్ ల వరకు ఉన్న పురుష అభ్యర్థులు అర్హులు .అర్హతలు: ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఎస్సీ ఫైవ్ ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఎంఎస్సీ మైక్రో బయాలజీ, బీఫార్మసీ ఎం ఫార్మసీ, బీటెక్ మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్, బీఎస్సీ కెమిస్ట్రీ, ఇంటర్మీడియట్ మరియు ఐటిఐ అభ్యర్థులు మాత్రమే అర్హులు. ఎంపికైన అభ్యర్థులు, క్యూ సి , క్యూ ఏ , కెమిస్ట్, మిషన్ ఆపరేటర్ మరియు ఇతర సాంకేతిక హోదాల్లో ప్రముఖ సంస్థలో నియమితులు కావచ్చు అని అన్నారు. 11 న ఇంటర్వ్యూలు పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తారు.విద్యార్థులు వారి పేర్లు నమోదు చేసుకోవడానికి ఈ రోజే తుది గడువు.ఈ అవకాశాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న పురుష నిరుద్యోగ అభ్యర్థులు ఉపయోగించుకోవాలని ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ తెలిపారు.నిరుద్యోగ యువకులు విద్యార్థులు తమ యొక్క పేర్లను ఈ లింకు ద్వారా నమోదు చేసుకోవచ్చు %ట్ట్రజూం://టశీతీఎం.స్త్రశ్రీవ/షిద్గీచీు1దీఎఖ5దీ6ఇఖదీ%6 పూర్తి వివరాలకు ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ చరవాణికి 9849445877 సంప్రదించవచ్చు.ఈ కార్యక్రమంలోరిజిస్ట్రార్ పి. రమేష్ బాబు ,ప్లేసుమెంట్ అధికారి పాలమూరు యూనివర్సిటీ డా ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ,పాలమూరు యూనివర్సిటీ పై ఆర్ ఓ ఎం . గాలేన్న పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజల్లో అప్రమత్తత అవసరం. ఎస్ఐ వి.సతీష్

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వివిధ గ్రామాల ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ వి. సతీష్ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన మాట్లాడుతు అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా నంబర్లు, ఓటీపీలు, యూపీఐ పిన్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదు. బ్యాంకు అధికారులు ఎప్పటికీ ఓటీపీ అడగరు. ఎవరైనా ఆ పేరుతో ఫోన్ చేసి లేదా మెసేజ్ పంపినా అది మోసం మాత్రమే, అని తెలిపారు. ఎస్సై వి సతీష్ మాట్లాడుతూ, సైబర్ నేరస్తులు వివిధ మార్గాల్లో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు.సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, లింకులు, ఆఫర్ల పేరుతో వ్యక్తిగత వివరాలు దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు. డబ్బు లావాదేవీల్లో జాగ్రత్త వహించాలని సూచించారు.సైబర్



నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా మోసానికి గురైతే వెంటనే సైబర్ హెల్ప్లైన్ నంబర్ 1930 లేదా %www.cybercrime.gov.in% వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నికార్సైన కాంగ్రెస్ నాయకుడికి సముచిత స్థానంతో జెడ్పీటీసీ టికెట్ ఇవ్వాలి

**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో కట్టుబడి ఉండి అచ్చంపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి దశాబ్ద కాలంగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న యువ నాయకుడు బద్దుల అజయ్ యాదవ్ కుటుంబం జెడ్పీటీసీగా పోటీ చేయాలని సంకల్పించారు యాదవ సామాజిక వర్గానికి చెందిన అజయ్ యాదవ్ అచ్చంపేట జెడ్పీటీసీ స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ అయిన నేపథ్యంలో సతీమణి బద్దుల మంజుల యాదవ్ కు టికెట్ కేటాయించాలని పలువురు కాంగ్రెస్ శ్రేణులు యాదవ సంఘాలు కోరుతున్నాయి ప్రతిపక్షంలో నిప్పులా పనిచేసిన బొమ్మన్పల్లికి చెందిన బద్దుల అజయ్ యాదవ్, 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కష్ట సమయాలలోనూ వెన్ను చూపలేదు. అప్పటి ప్రభుత్వం చేసిన అన్యాయాలు, ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి, పార్టీకి తన నిబద్ధతను నిరూపించుకున్నారు 2014 నుంచి అచ్చంపేట మండల సోషల్ మీడియా విభాగంలో చురుకైన పాత్ర పోషించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు ఆ తర్వాత యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా, 2020లో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా అందరినీ సమన్వయం చేసుకుంటూ యువతను సంఘటితం చేసి, పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేశారు ప్రస్తుత అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఎన్నో పాదయాత్రలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని బలమైన మద్దతుగా నిలిచారు. గత ప్రభుత్వంలో అక్రమంగా ఎన్నో కేసులు పెట్టిన ధైర్యం కోల్పోకుండా రాజీలేని పోరాటాలు చేశారు . ఏనాడూ పార్టీ మారాలనే ఆలోచన చేయకుండా, అదే కాంగ్రెస్లో కొనసాగుతున్న అజయ్ యాదవ్ నికార్సైన రాజకీయ లక్షణం అందరికీ ఆదర్శప్రాయం. పేద ప్రజలకు, ముఖ్యంగా ఆపదొచ్చిన వారికి అండగా 'నేనున్నానంటూ' నిలబడే ఆయన సేవలు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు ప్రస్తుతం అచ్చంపేట జెడ్పీటీసీ స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో, అజయ్ యాదవ్ గారి సతీమణి బద్దుల మంజుల యాదవ్ ను బరిలో ఉంచాలని



కోరారు ప్రజల్లో బద్దుల అజయ్ యాదవ్ కి ఉన్న మంచి పేరు, ప్రజాసంబంధాలు, పార్టీ పట్ల వారి నిబద్ధత దృష్ట్యా మంజుల యాదవ్కు టికెట్ ఇవ్వడానికి పార్టీ అధిష్టానం కూడా సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. అనేక ఏళ్లుగా కాంగ్రెస్కు సేవలు అందిస్తున్న యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి ఈసారి జెడ్పీటీసీ టికెట్ ఇవ్వాలని యాదవ కులస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అజయ్ యాదవ్ దంపతులు గెలిస్తే, ప్రత్యేకించి బొమ్మాన్పల్లి ఏజెన్సీ ప్రాంతంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై దృష్టి సారించి, అభివృద్ధి పనులు జరుగుతాయని స్థానిక ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు పార్టీ కోసం నిలబడిన నాయకుడికి సముచిత గౌరవం దక్కాలని కోరారు.

## రాముగౌడ్ కు నివాళి అర్పించిన మాజీ మంత్రి

**అడ్డాకుల, సూర్య న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని చిన్నమునుగాల్ చెడ్ కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాముగౌడ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందటంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం చిన్నమునుగాల్ చెడ్ లో రాము గౌడ్ మృత దేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, వేణు, గణేష్, చంద్రయ్య, కాటం శ్రీనివాస్ , గణేష్ చంద్రయ్య శ్రీధర్ యాదవ్ లు పాల్గొన్నారు.



## 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత గుండె పరీక్షల చికిత్స శిబిరం

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి సంజీవని ఆస్పత్రి సిద్దిపేట వారి సౌజన్యంతో సెప్టెంబర్ నెల 9వ తారీకు గురువారం నాడు ఉదయం 10 గంటలకు బిజినేపల్లి మండలంలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత గుండె పరీక్షల చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు. ఈ వైద్య శిబిరానికి వచ్చేటప్పుడు తల్లిదండ్రులు తమ చిన్నారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్, ఏమైనా మెడికల్ రిపోర్ట్స్ వంటివి ఉంటే తమ వెంట తీసుకుని రావాలని కోరారు ఈ శిబిరంలో సిద్దిపేట శ్రీ సత్య సాయి సంజీవని ఆస్పత్రి గుండె వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు వివిధ రకాల గుండె సమస్యలతో గుర్తించిన చిన్నారులను శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రికి తరలించి ఉచితంగా శస్త్ర చికిత్స మరియు మందులు అందజేస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని డి ఎం హెచ్ ఓ తెలిపారు.

## అత్యవసర ఆపద్బాంధవులు 108 ఉద్యోగులు 108 అంబులెన్స్ లో సుఖ ప్రసవం



**లింగాల, సూర్య న్యూస్:** అత్యవసర సేవలందిస్తున్న 108 అంబులెన్స్ లో ఎర్రగొట్టు లావణ్య (24) సుఖ ప్రసవం జరిగి పండంటి మగ బిడ్డను మంగళవారం జన్మనిచ్చింది. మండల పరిధి లోని కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన లావణ్య కు పురిటి నొప్పులు రావడంతో 108 కు ఫోన్ చేశారు. సకాలంలో స్పందించిన 108 ఉద్యోగులు ఇఎంటి శివశంకర్, పైలెట్ ఎండి ఖాజా లింగాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తీసుకువచ్చారు వైద్య పరీక్షలు నిర్వహించిన సిబ్బంది పురిటి లో ఉన్న బిడ్డ యొక్క హార్ట్ బీట్ ఎక్కువగా ఉందని, ఇక్కడ కాన్పు కావడం కష్టమని చెప్పి స్థానిక 108 అంబులెన్స్ లో నాగర్ కర్నూల్ జనరల్ హాస్పిటల్ కి రేఫర్ చేశారు. అంబులెన్స్ సిబ్బంది గర్భిణీ స్త్రీని పరీక్షించి నొప్పులు అధికంగా రావడంతో అంబులెన్స్ లోనే మార్గమధ్యంలో తెలకపల్లి దగ్గరలో ఇఆర్పిపి డాక్టర్ సారధి సూచనల మేరకు సాధారణ కాన్పు చేశారు. మూడవ కాన్పు లో కూడా పండంటి మగ బిడ్డ పుట్టడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తపరిచారు. అదే విధంగా 108 సిబ్బంది అయినా ఇఎంటి శివశంకర్ పైలెట్ ఎండి ఖాజాను కుటుంబ సభ్యులు అభినందించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ లింగాల సెక్టార్ సూపర్వైజర్ గిరిజ**



**లింగాల, మేజర్ న్యూస్:** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని,అంగన్వాడిలు అందించే పోషకాహారాన్ని అదేవిధంగా విద్య, ఆరోగ్య, సామాజిక సేవలను సద్వినియోగపరచుకోవాలని ఐసిడిఎస్ లింగాల సెక్టార్ సూపర్వైజర్ గిరిజ అన్నారు. మంగళవారం మండల పరిదిలోని సురాపూర్ గ్రామంలో పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడి నుంచి వచ్చే పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. బాలింతలు పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వాలని క్రమం తప్పకుండా పిల్లలు బరువు చూసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారంతో పాటు ఆకుకూరలు, గుడ్డు, ఆకుకూరలు తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని అన్నారు. జింక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలపై కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావైపై దాడి ఘటనపై రాకేష్ కిషోర్ దిష్టిబొమ్మ దగ్ధం.



**అచ్చంపేట సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావై పై దాడి ఘటనను ఖండిస్తూ అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అచ్చంపేట అధ్యక్షులు, పాతుకుల శ్రీశైలం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు అడ్వకేట్ రాకేష్ కిషోర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవై పై సనాతన ధర్మం ముసుగులో ఉగ్రవాదిగా ప్రవర్తించిన రాకేష్ కిషోర్(71 సంవత్సరాల) మాజీ అడ్వకేట్ ప్రధాన న్యాయమూర్తి గవై పై షూ విసరడం దుర్మార్గమైన హేయమైన పనికిమాలిన చర్యగా ఖండిస్తున్నాం అని అన్నారు. తరతరాల నుండి యుగయుగాల నుండి బానిస సంకెళ్ల నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా 75 సంవత్సరాల స్వతంత్రంలో రెండో దళిత సుప్రీంకోర్టు సీజే గా ఉండడమే ఒక వెనుకబడ్డ తరగతి అస్పృశ కులానికి చెందిన గవై ని జీర్ణించుకోలేకపోతున్నారని, రాకేష్ కిషోర్ పై తక్షణం చట్టపరమైనటువంటి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం తో పాటుఅంబేద్కర్ జన సంఘం కోశాధికారి కుంకి విజయ్, గౌరవ న్యాయవాదులు లక్ష్మీనారాయణ, మస్తాన్ కొయ్యల శ్రీను, కాశన్న యాదవ్ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ రామనాథం, బిసమల ఆనంద్, డాక్టర్ విష్ణుమూర్తి కుల నిర్మూలన పోరాట కమిటీ లక్ష్మీనారాయణ, కుంద మల్లికార్జున్, ఏ, అనిల్ కుమార్ కిన్నెర పాండు మహబూబ్ అలీ మోతే రాజు శ్రీను, ప్రజా కవి గోపాల్,గద్దర్ విగ్రహ కమిటీ యాదన్న, గంధం స్వామి, మూతి పెంటయ్య, రాజగోపాల్ నార్మల్ విష్ణు నారాయణ గణేష్, శంకర్, పర్వతాలు, ఎద్దుల బాబు, మీసాల ప్రభాకర్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో బిజెపి వ్యూహ సమావేశం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నివాసంలో బిజెపి స్థానిక ఎన్నికల ప్రణాళికపై కీలక సమావేశం నిర్వహించింది. మండల అధ్యక్షురాలు కాట్రాజ్ జ్యోతి ఆధ్వర్యంలో ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముక్తాల రేనయ్య, జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు వారు నేతలతో ఎన్నికల వ్యూహంపై చర్చించారు ఈ సందర్భంగా ప్రతి స్థానానికి మూడు పేర్లను ఎంపిక చేసి పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేశారు.

## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు.

**గత 15 రోజులుగా నీళ్లు రాక అవస్థలు పడుతున్న జనాలు.**



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ప్రశాంత్ నగర్‌లో గత 15 రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు కోసం గ్రామస్తులు ప్రజలను. పడుతున్నారు. నేటి కోసం ఆగ్రహించిన మహిళలు,జనం మన్ననూరు వద్ద శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహించారు గ్రామస్తుల రాస్తారోకోతో హైదరాబాద్-శ్రీశైలం వెళ్లే పలు వాహనాలు నిలిచిపోయాయి. నీళ్ల కోసం ధర్నాకు దిగిన వారిని అడ్డుకుంటున్న వారిని వ్యతిరేకించి.ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో మహిళలు వాగ్వివాదానికి దిగారు. మాకు తాగునీటి సమస్య మీరు పరిష్కరిస్తారా అంటూ పోలీసులను మహిళలు నిలదీశారు. అనంతరం మహిళలను శాంతపరిచి ధర్నా చేశారు పోలీసులు.

## భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సేవలు హర్షణీయం

**-జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ పి.అమరేందర్**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో, పోషకాహార కిట్టులను అందించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న భవిష్య భారత్ స్వచ్ఛంద సేవలు చాలా హర్షనీయమని నాగర్కర్నూల్ జిల్లా అదును కలెక్టర్ పి. అమరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మొబైల్ ఎక్స్రే యంత్రం ద్వారా గ్రామాలలో క్షయ అనుమానితులకు ఎక్స్రే పరీక్షలు నిర్వహిస్తున్నారని, గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల పోషకాహార కిట్టును అందిస్తున్నారని తెలియజేశారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో కళ్ళే పరీక్ష సి బి నాట్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ముంబై నుండి వచ్చిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ప్రతినిధి అశ్లేష మిశ్రా కు జ్ఞాపికను అందజేసి ప్రశంస పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ , క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్, ఏ పి ఓ మిన్హాజ్, డి పి ఓ రేనయ్య,భవిష్య భారత్ రాష్ట్ర డిప్యూటీ మేనేజర్ హనుమాన్, జిల్లా మేనేజర్ సజ్జత్ అలీ, దిశ కార్యక్రమ ప్రతినిధులు సాయికుమార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయం

**వాల్మీకి మహర్షి (బోయ)సంఘం మండల అధ్యక్షులు గుజ్జల బక్కయ్య**



**లింగాల, సూర్య న్యూస్:** రామాయణ గ్రంథకర్త, ఆదికవి,మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శనీయమని వాల్మీకి మహర్షి (బోయ)సంఘం మండల అధ్యక్షులు గుజ్జల బక్కయ్య అన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను మండల వాల్మీకి మహర్షి (బోయ)సంఘం ఆధ్వర్యంలో లింగాలలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన వాల్మీకి బోయలు లింగాల ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా జన్మించి వేటాడడమే వృత్తిగా కొనసాగించి సప్త ఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకి గా మారి రామాయణాన్ని రచించారని తెలిపారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని మహర్షి వాల్మీకి జీవితమే నిదర్శనం అన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించి ఎంతోమందికి అర్థమయ్యే విధంగా బోధించిన మహానీయుడాని కొనియాడారు.రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి వారసులగా ఉన్న బోయలు అనాదిగా సమాజంలో పేదరికంతో మగ్గుతున్నారని అన్నారు. వెనుకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం కాబట్టి పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలని సూచించారు. సమస్యల సాధన కోసం బోయలంతా ఏకతాటిపై నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వాల్మీకి మహర్షి(బొయ)సంఘం మండల అధ్యక్షులు %స్త్రబయియిఖ్రీఖ% బక్కయ్య,ఉపాధ్యకులు శేషయ్య, ప్రధానకార్యదర్శి శంకర్, ప్రధాన కోశాధికారి లింగాల కృష్ణ, జనరల్ సెక్రటరీ మండ్ల శంకర్, అన్నదాత మిరిగిల్ల గణపతి, యువకులు చక్రవర్తి, సుగ్రీవ, మల్లేష్, శ్రీను, శివ, ఉపేందర్, కొంకల్లపల్లి శ్రీను,కె సి తండా రవీందర్, శ్రీశైలం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల మధ్యన ఉన్న వర్షం నీటిని తొలగించండి



**గోపాలపేట సూర్య :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇండ్ల మధ్యల ఉన్న నీటిని తొలగించాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు గ్రామాలలోని ఇళ్ల మధ్యల ఉన్న ఎత్తు తక్కువగా ఉన్న స్థలాలలో నీళ్లు ఆగిపోయి గుంతలు పడి దోమలు మురికి వాసన వెదజల్లుతుంది అంటున్నారు మండల పరిధిలోని ఏదుట్ల గ్రామపంచాయతీ 14వ వార్డులో రెండు రోజుల నుండి ఇండ్ల మధ్యన నీళ్లు ఆగి ఉన్నాయని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నీటిని తొలగించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

## మహర్షి వాల్మీకి నీతి మార్గాలు నేటి కాలానికి మార్గదర్శకం - ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి మహర్షి వాల్మీకి చూపించిన సత్యం, ధర్మం, నీతి మార్గాలు ఈ కాలానికీ మార్గదర్శకమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "తొలుత దొంగగా జీవించిన వాల్మీకి, గురువుల బోధనలతో ఆత్మశోధనలో నిమగ్నమై మహర్షిగా మారారు. రామాయణం రూపంలో ప్రపంచానికి మహత్తర సాహిత్యం అందించారు. వారి జీవితమే ప్రతి ఒక్కరికీ మార్పుకు మేల్కొలుపు. నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షికి మనం ఇవ్వగలిగే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, ఏవో సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కోర్టు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోండి -ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** నేరాల నియంత్రణకు కోర్టుల్లో నిందితులకు శిక్షలు తప్పనిసరిగా పడేలా కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లను త్వరగా అమలు చేయాలని, సాక్షులు, బాధితులను కోర్టుకు సమయానికి హాజరు చేయించి న్యాయ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. కోర్టు కేసుల సమాచారాన్ని సంబంధిత ఎస్హెచ్‌ఓలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంచేలా కార్యాచరణ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఇతర కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## సి జే ఐ పై దాడికి నిరసనగా పేట కోర్టులో న్యాయవాదుల బహిష్కరణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై న్యాయవాది దాడికి దిగిన సంఘటనను నిరసిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామా జీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు పి. యాదయ్య అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యాలయం లో మంగళ వారం ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఒబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు పి. యాదయ్య మాట్లాడుతూ ,శ్రీ రామచద్రమూర్తి య్యొక్క చరిత్రను రామాయణ కావ్య రూపంలో మనకు అందించారని అన్నారు. చెడు మార్గం నుంచి విముక్తి పొంది సన్మార్గం వైపు అడుగులు ముందుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అచ్చు గట్ల అంజయ్య,కావాలి దుర్గ ప్రసాద్ ,నాగరాజు వాల్మీకి, అంజనేయులు వాల్మీకి, రాజేష్,రమేష్ ,బుషన్ యాదవ్, విజయ్ కుమార్ వాల్మీకి, రాజేష్ కమలేకర్, రాకేష్, నర్శిమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై దాడి దేశానికే తలవంపు చర్య



**దామరగిద్ద సూర్య న్యూస్ :** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై అడ్వకేట్ రాకేష్ కిశోర్ కాలు బూటు తో దాడి చేయడం రాజ్యాంగంపై జరిగిన దాడి అని, తీవ్రమైన ఆగ్రహం, బాధతో గవాయి కి సంఘీభావంగా దేశమంతా నిలవాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ అన్నారు. దామరగిద్ద సిపియం పార్టీ అద్వర్యంలో నిరసన చేపట్టి,ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ సీజేఐ పై జరిగిన దాడి సనాతన ధర్మం పేరుతో బుద్ధిహీనుల చర్య అని సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. స్వతంత్ర న్యాయవ్యవస్థపై బహిరంగ దాడి జరిగిందని అన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత, న్యాయ సమీక్ష శక్తి, లౌకికవాద భావనపై కొన్ని వర్గాల నుండి వ్యవస్థీకృతమైన, దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు. ఇది దేశ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేస్తుందని, దేశంలో "నాథురామ్ మనసు" పథాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇది న్యాయ వ్యవస్థపైనే కాకుండా రాజ్యాంగంపై కూడా జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడు,తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఖండిస్తూ నిరసనలు తెలపాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సనాతన ధర్మం పేరుతో మనుధర్మం పేరుతో దాడులు హత్యలు దౌర్జన్యాలు అన్ని వర్గాల ప్రజలపై మేధావులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం పై, న్యాయవ్యవస్థపై బీజేపీ ఆర్ ఎస్ ఎస్ చేస్తున్న కుట్రల లో భాగమే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్, సిపియం నాయకులు జోషి,రామకృష్ణ,షేర్ ఖాన్,బాల్ రాజ్,చిన్న గోపాల్,నర్సిములు, శ్రీను,వెంకటప్ప,తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ మహాకావ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన మహనీయులు వాల్మీకి మహర్షి జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్

**- నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి....**

**- మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ...**




**వనపర్తి క్రైమ్ సూర్య న్యూస్ :** సంస్కృత సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధ కవి, రామాయణం మహాకావ్య రచయిత "ఆదికవి" వాల్మీకి మహర్షి ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.అన్నారు. మంగళవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ, తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది, పశ్చాత్తాపంతో సద్గుణమార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు. మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు, కార్యాలయం ఏవో, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ ,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల తిరుపతి గా వనపర్తి తిరుమలయ్య గుట్ట



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా నీ పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని పలుసార్లు వనపర్తి మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి,కి చిన్నారెడ్డి కి,నిరంజన్ రెడ్డి కి,ఎన్నో దపాలుగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రానికి దాదాపు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుమలయ్య గుట్టగా వెలుగొందిన అభిషేకం అర్చన చేయడం జరిగింది స్వామివారు శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్నాడు వెంకటేశ్వర స్వామినినమ్మిన చాలామంది భక్తులు ప్రతి నెల 7వ తేదీన తిరుపతికి వెళ్ళితే కుటుంబ సభ్యులందరికీ అన్ని విధాలుగా శుభాలు జరుగుతాయని భక్తులు నమ్మకంతో వెళ్తుంటారు అన్నిసార్లు అంత దూరం వెళ్లలేమని వనపర్తి పట్టణ కేంద్రానికి సమీపంలో దాదాపు ఆరు కిలోమీటర్ ల దూరం లో తిరుమలయ్య గుట్టకు వెళ్ళితే శుభాలు జరుగుతాయని ఇటీవల కాలంలో కొంతమంది భక్తులు ప్రతినెల 7వ తారీఖున ఉదయాన్నే స్వామివారిని దర్శించుకుంటున్నారు ఈ క్షేత్రంలో సు విశాలమైన స్థలం ప్రశాంతమైన వాతావరణం లోఉంది వనపర్తి రాజసంస్థానాదీశులు సైతం ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ప్రతి శనివారం దర్శించుకునేవారు.ఇటీవల కాలంలో భక్తులు ఏడవ తేదీన ఈ క్షేత్రం లోవెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటున్నారు ఈ క్షేత్రాన్ని కొందరు పర్యాటక కేంద్రంగా కూడా చేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ గౌడ్ కలకొండ శ్రీనివాసులు గోనూర్ వెంకటయ్య, కేకే మూర్తి,లెగిసెట్ అశోక్, గోకరామరాజు,బెల్లం రాజు, వనపర్తి పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కాంగ్రెస్ బాకీ కార్డ్ ఉద్యమం నిర్వహించనున్న బారసా నాయకులు : జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీ లను నెరవేర్చనందుకు ఆరు గ్యారెంటీల బాకీ కార్డులను స్వయంగా ప్రజలకు వివరించడానికి రేపు ఉదయం7:30గంటలకు 08:10:2025 బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ 20వ వార్డులో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల బాకీ కార్డును ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరుగుతుంది, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత వాగ్దానాలను చేసి గద్దె ని ఎంకినంక తీరా ప్రజలను నిలువునా ముంచింది.కావున టిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ రేపు ఉదయం 7:30 గంటలకు గాంధీనగర్ 20వ వార్డులోని ఆంజనేయ గుడి దగ్గరకి రాగలరనిమనవి.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని బస్వరాజ్,ఇంద్రమ్మ దంపతుల కుమార్తె నందిని ఇటీవల నీట్ యూజీ ఫలితాల్లో 455 మార్కులతో ఉత్తీర్ణత సాధించి గవర్నమెంట్ నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటును సాధించిన సందర్భంగా బ్రిలియంట్ పాఠశాల బృందం విద్యార్థిని వారి తల్లిదండ్రులను మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలకు మారుపేరు శ్రమ ధైర్యంగా భావించి కష్టపడే కొన్న స్థానానికి చేరుకున్న విద్యార్థిని పాఠశాల బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజిత, ఉపాధ్యాయని , ఉపాధ్యాయు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



**పాలమూరు సూర్య న్యూస్:** రామాయణం రచించిన ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను కలెక్టరేట్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఇందిర,డి.పి.ఓ పార్థసారథి,కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్ పాల్గొన్నారు.

## శ్రీ ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి



**కొత్తకోట రూరల్ సూర్య:** శ్రీ శ్రీ శ్రీ ఆదికవి మహర్షివాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ భీసం చేన్నకేశవరెడ్డి కొత్తకోట పట్టణ కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ భీసం చేన్నకేశవరెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూవాల్మీకి మహర్షి జీవితం మనకు ఎన్నో విషయాలను నేర్పుతుంది. అంటే, మానవుడు ఎంత కఠినమైన పరిస్థితులలోనైనా, చెడు మార్గంలో నడుస్తున్నప్పటికీ, జ్ఞానాన్ని అన్వేషించడం ద్వారా తనను తాను మార్చుకోవచ్చు. మన స్వంత కర్మల ఫలితాలను మనమే అనుభవించాలని ఆయన కథ మనకు గుర్తు చేస్తుంది. ప్రతి మనిషిలో మంచి ఉంటుంది, సరైన మార్గదర్శకత్వం లభిస్తే ఆ మంచి బయటకు వస్తుంది. మహర్షి వాల్మీకి మహర్షిని గౌరవించడమంటే ఆయన బోధనలను పాటించడమే. ఆయన జీవితంలోని పరివర్తనను స్మరించుకుంటూ, జ్ఞాన మార్గాన్ని అనుసరించి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా చేన్నకేశవరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకిబోయ సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు మరియు మాజీ వార్డు సభ్యులు సింధు గార్మెంట్ వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పసుపుల పద్మనెహ్రూ, కావాలి వేంకటయ్య, ఎల్లయ్య, బందేన్న, కుర్మయ్య, మహేష్, రాజు, వాల్మీకి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## భవానీ అమ్మవారికి ఘనంగా షోడశోపచార పూజలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రం స్థానిక భవానీ అమ్మవారి ఆలయంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు సర్వోత్తమ్ చారి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన, షోడశోపచార పూజలు, మహా నైవేద్యం, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజం అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి, రమీలా బాయి, మహిళా మండలి అధ్యక్షురాలు రాధా చంద్రప్రకాష్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి విగ్రహం వెనుక భాగంలో ఇత్తడిప్రభ ను చౌదరి గౌరీశంకర్, భక్తుల క్యూ లైన్ సౌకర్యార్థం స్టీల్ పటాంజం ను చౌదరి గురునాథ్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) అన్నదమ్ములు తమ వంతు సహాయంగా సమర్పించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్‌కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం అమ్మవారికి అలంకరించిన చీరలను వేలం వేయగా, భక్తులు ఉత్సాహంగా పాల్గొని చీరలను సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కె సమాజ్ ఉపాధ్యక్షులు సుభాష్, కోశాధికారి చౌదరి గోవింద్ రావు, గౌరీశంకర్, తుకారం, మేంగ్జి వసంత్ రావు, రంగాపూర్ వెంకట్రావు, వినాయక్ రావు, యశ్వంత్ రావు, గోపాల్ రావు, లక్ష్మణ్ రావు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏకగ్రీవం చేస్తే..రూ.40 లక్షలతో గ్రామఅభివృద్ధి చేస్తా
## సొంత గ్రామంపై యువకుడి ప్రేమ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** తనను గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ.40లక్షలు ఇస్తానంటున్నాడు మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన కంఠం నరేష్ అనే యువకుడు సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు.కాగా కాకర్లపహాడ్ గ్రామ సర్పంచ్ పదవి బీసీ జనరల్ కు కేటాయించడం జరిగింది.

## దేశానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి
### అదనపు కలెక్టర్ రెవెన్యూ భీమ్య నాయక్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు అదనపు కలెక్టర్ భీమ్య నాయక్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారు.. రామాయణం ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారన్నారు. ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని చెప్పారు. మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలన్నారు. కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, వాల్మీకి సంఘం నాయకులు, ఇతర ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లను అడ్డుకోవద్దు
### -రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో బీసీ రిజర్వేషన్ చేర్చాలి. అన్ని పార్టీలు మద్దతివ్వాలి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని కొత్త ఎత్తుగడలతో రెడ్డి జాగృతుల పేరుతో, వివిధ సంఘాల నాయకుల పేర్లతో పిటిషన్లను దాఖలు చేయడాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మెదల శ్రీనివాస్ సాగర్ ఓ పత్రికా ప్రకటనలో మంగళవారం తీవ్రంగా ఖండించారు. 6 శాతం లేని మీరు 10 శాతం ఈడబ్ల్యూఎస్ పేరుతో అప్పనంగా బీసీ,ఎస్సీ, ఎస్టీలకు చెందవలసిన విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లను పొందుతూ ఈరోజు 60 శాతం ఉన్న బీసీలు 42 శాతం చట్టబద్ధంగా అడుగుతుంటే ఇన్ని అడ్డంకులు సృష్టించడాన్ని బీసీ సమాజం మొత్తం గమనిస్తుందని భవిష్యత్తులో తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతామన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ఓ పక్క ప్రభుత్వం చెప్తూనే మరోవైపు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నట్లుగా అనిపిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలు అగ్రవర్ణ నాయకుల చేతిలో ఉన్నాయి కాబట్టి ఏ పార్టీ కూడా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నట్లు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం బీసీల కొరకు తెచ్చిన జీవో 9 న్యాయస్థానంలో చెల్లదని తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేరిస్తేనే రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత లభిస్తుందని అప్పుడే బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందని శ్రీనివాస్ సాగర్ చెప్పారు.బీసీలకు తగు న్యాయం చేస్తామని, తెలంగాణకు బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన భారతీయ జనతా పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో గవర్నర్ దగ్గర ఉన్న పెండింగ్ బిల్లులు తక్షణం ఆమోదించేలా, అమలు అయ్యేందుకు సహకరిస్తే బీసీలపట్ల మీ చిత్తశుద్ధి ఏంటో బీసీ సమాజానికి తెలియజేసిన వారవుతారని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో సుప్రీంకోర్టులో వేస్తున్న రెడ్డి జాగృతి వాళ్లను ఇతర రెడ్లను ఆపేందుకు ప్రయత్నం చేయవచ్చు కానీ అటువంటి ప్రయత్నాలు చేయకుండా ముందుకు వెళ్తుంది అంటేనే అనుమానించవలసి వస్తుందన్నారు.

## ఏకగ్రీవం చేస్తే.. రూ.25 లక్షలిస్తా..!
### బి. నారాయణ



**మల్దకల్ సూర్య న్యూస్:** తనను సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ. 30 లక్షలు విరాళం ఇస్తానంటూ మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన బోయ నారాయణ ఆఫర్ ప్రకటించాడు. వివరాల్లోకి వెళ్తే... బిజ్వారం గ్రామంలో పంచాయతీలో దాదాపుగా 3143 మంది ఓటర్లు ఉండగా రిజర్వేషన్ ఖరారైంది.. సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షలు విరాళంగా ఇస్తానని ఆయన తెలిపారు. మన గ్రామం అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామానికి చెందిన రైతు ముద్దుబిడ్డ బి. నారాయణ తెలిపారు. తనకు ఏ పార్టీలతో సంబంధం లేకుండా వేదికగా ప్రకటించాడు. అయితే గ్రామ ప్రజలు అందరూ కలిసి దీనిపై గ్రామస్తులు ఎలా స్పందిస్తారనేది వేచి చూడాలి.

## మద్దిగట్ల, మోజర్ల అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం
### -పోషణ్ అభియాన్ కార్యక్రమంనిర్వహించిన: హాజీరాబేగం వనపర్తి ఐసిడిఎస్ సిడిపిఓ



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల %ద% మోజర్ల గ్రామాల్లో మంగళవారం అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ మాసం – పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి ఐసిడిఎస్ సి.డి.పి.ఓ హాజీరా బేగం ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.వీటిలో భాగంగానే వీటి ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ రోజు వారి ఆహారపు అలవాట్లలో ఉప్పు, చక్కెర, నూనె వాడకం తగ్గించాలి.ప్రతి ఒక్కరూ వారి జీవన శైలిని మార్చుకొని సంపూర్ణ ఆరోగ్యవంతంగా వుండేటట్లు ప్రయత్నించాలి. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల పోషకాహారం పై ఖచ్చితమైన శ్రద్ధను ప్రతి కుటుంబంలో తీసుకోవాలి.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ఆహార పదార్థాలను సరైన క్రమంలో వినియోగించుకోవాలి. బాలామృతం ను వినియోగించి పిల్లల ఆరోగ్యం మెరుగయ్యేలా ప్రతి రోజు తినిపించి, పిల్లల పై పరిశుభ్రత పాటించాలని అన్నారు.పిల్లల యొక్క ఎత్తు బరువులు క్రమంగా తూచి పరిశీలిస్తూ వారిని ఆరోగ్యవంతులుగా చేయాలి.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తూ,చిన్నారుల్లో సమగ్ర అభివృద్ధి జరిగేలా అంగన్వాడి ఉపాధ్యాయురాలు వారికి ప్రాథమిక విద్యను అందించాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంపొందించేలా అంగన్వాడి ఉపాధ్యాయురాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోషణ్ మాసం కార్యక్రమాలను ప్రతి రోజు డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలని సూచించారు.ప్రతి ఒక్క ఆన్లైన్ రిపోర్ట్స్ మొబైల్ యాప్ లో సరైన సమయంలో నివేదికను తయారు చేసి శిశు సంక్షేమ వారికి జవాబుదారితంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోషణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు శారద, చెన్నమ్మ, సువర్ణ,బాలమణి, గర్భిణీ బాలింతలు, తల్లిదండ్రులు,చిన్నారులు పాల్గొన్నారు.

## 'స్థానిక'ఎన్నికలకు సర్వం సన్నద్ధం




**నవాబుపేట్ సూర్య న్యూస్:** స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపేందుకు మండల అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉన్నట్లు మండల ప్రత్యేక అధికారి సునీత,ఎంపీడీఓ జయరాం నాయక్ లు తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో,ఆర్ఓ,ఏఆర్ఓలతో స్థానిక ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించిన సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...ఈ నెలలో నిర్వహించే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ పూర్తయినట్లు,జెడ్పిటిసికి పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని,అదేవిధంగా ఎంపీటీసీకి పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను మండల పరిధిలో ఐదు క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు.అవి 1.కొల్లూరు క్లస్టర్ ను,కొల్లూరు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో,కొల్లూరు పోమాల,కామారం ఎంపిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించాలి.2.నవాబుపేట క్లస్టర్ ను నవాబుపేట గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో నవాబుపేట,చౌడూర్,గురుకుంట ఎంపిటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.3.యన్మన్ గండ్ల క్లస్టర్ ను,యన్మన్ గండ్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో యన్మన్ గండ్ల,కొండాపూర్,కాకర్లపహాడ్ ఎంపిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమను నామినేషన్ పత్రాలను సమర్పించవలసి ఉంటుంది.4.కారుకొండ క్లస్టర్ ను కారుకొండ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో కారకొండ,తీగలపల్లి,కూచూర్ ఎంపిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు సమర్పించవలసి ఉంటుంది.5.లోకిరేవు క్లస్టర్ ను లోకిరేవు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో లోకిరేవు,ఇప్పటూర్,కిషన్ గూడాల ఎంపిటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నోటిఫికేషన్ లో విధించిన నిబంధనలకు అనుగుణంగా తగు పత్రాలను జతచేస్తూ తమ నామినేషన్ పత్రాలను సమర్పించవలసి ఉంటుందని వారు తెలిపారు.

## రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాల పంపిణీ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (%ఖీూా%) సభ్యులకు యాసంగి సాగు సీజన్‌లో భాగంగా వేరుశనగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ %చీవీజుూ-ూా% పథకం ద్వారా నిర్వహించబడింది. ఒక్కో రైతుకు 90 కిలోల విత్తనాలు అందజేశారు.అధికారులు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో కొత్త రవీందర్ రావు, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల, రైతు ఉత్పత్తిదారుల సభ్యుల సంస్థ మరియు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన వ్యక్తి మృతదేహం కాలువలో లభ్యం



**రేవల్లి సూర్య :** రేవల్లి గ్రామానికి చెందిన సలీం పాషా (33) సం %శ్రీశ్రీ% ల వ్యక్తి ఆదివారం ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం రెండు రోజులుగా వెతుకుతుండగా మంగళవారం రేవల్లి గ్రామ శివారు లోని పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టు ప్రధాన కాలువ లో నీటి పై చనిపోయి కనిపించాడం జరిగింది. మృతుడు సలీం పాషా అన్న జహంగీర్ ఫిర్యాదు మేరకు ఎస్సై రజిత కేసు నమోదు చేసి, మృతదేహన్ని పోస్టుమార్టం కొరకు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించి బంధువుల కు అప్పగించారు. సలీం పాషా మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రజిత తెలిపారు.

## పెద్దమందడి మండలంలో బిజెపి పార్టీ ఎంపీటీసీల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన బిజెపి నాయకులు...



**పెద్దమందడి సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో ఎంపీటీసీల సమీక్ష బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల ఇన్చార్జి పురుషోత్తం రెడ్డి మండల ఎంపీటీసీ ఎన్నికల ఇన్చార్జి బచ్చు రాము మండల అధ్యక్షుడు ముప్పూరు చెన్నయ్య ఆధ్వర్యంలో పెద్దమందడి మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు గాను ఒక్కొక్క ఎంపీటీసీ స్థానంలో ముగ్గురు అభ్యర్థుల పేర్లను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కాపు శివారెడ్డి,జిల్లా కార్యదర్శి కావలి తిరుపతయ్య,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధమ్మ,మండల ప్రధాన కార్యదర్శులు సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చిన్నగుంట రాము,రవి సీనియర్ నాయకులువిష్ణువర్ధన్,యాదయ్య, జె.బాలరాజు, విట్టల్ రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలస్తి నాపై ఇజ్రాయిల్ దాడి పై ఏఐవైఎఫ్ నిరసన




**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాలస్తి నాపై ఇజ్రాయిల్ దాడిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జి రమేష్, జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడారు. అమెరికా ప్రేరేపణతో పాలస్థి నాపై ఇజ్రాయిల్ దాడి దుర్మార్గమన్నారు. పిల్లలు వృద్ధులు ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఇజ్రాయిల్ దాడిని అమెరికా విధానాన్ని ప్రపంచం ఖండించాలన్నారు. యుద్ధం ఆపాలని ప్రపంచశాంతి వర్ధిల్లాలని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేశారు. ఇజ్రాయిల్ యుద్ధం ఆపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ శ్రీనివాసులు,మహమ్మద్ ఎండి నదీమ్, వంశీ, లక్ష్మీనారాయణ, బాలిమియా తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియాను విక్రయించిన షాప్ లైసెన్స్ రద్దు

### - మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య



**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** యూరియా అధిక ధరలకు విక్రయించబడుతున్నట్లు రైతుల నుండి ఫిర్యాదు అందడంతో పాటు స్థానికంగా పలు పత్రికల్లో వార్తలు ప్రచురించబడిన నేపథ్యంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య సవివరమైన విచారణ చేపట్టి అనంతరం తుది నివేదికను ఎరువుల లైసెన్సింగ్ అథారిటీకి సమర్పించారు నివేదిక ఆధారంగా ఎరువుల లైసెన్సింగ్ అథారిటీ అధికారి వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ సంబంధిత డీలర్‌పై తదుపరి ఆదేశాలు వచ్చే వరకు లైసెన్స్ రద్దు చేయాలని ఆర్డర్ జారీ చేశారు దీంతో మండల వ్యవసాయ అధికారి లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేశారు అనంతరం స్వయంగా డీలర్ షాప్ పరిశీలించి, గోడౌన్‌లో ఉన్న మొత్తం ఎరువుల నిల్వలను సీజ్ చేయడం జరిగింది రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ఎరువుల అధిక ధరల విక్రయం అక్రమ బిల్లుల జారీ వంటి చర్యలపై వ్యవసాయ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అధికారులు తెలిపారు మరోసారి ఇలాంటి ఘటనలు అచ్చంపేటలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఎవరైనా అధిక దరలకు విక్రయించిన రశీదు ఇవ్వకున్న చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పెద్దకొత్తపల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం.

### - ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పగిడాల శ్రీనివాస్.

### - రామాయణాన్ని లోకానికి అందించిన మహర్షి వాల్మీకి. డాక్టర్ పగిడాల శ్రీనివాస్.





**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని పెద్దకొత్తపల్లిలో వాల్మీకి సమాజం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే వాల్మీకి ఆలయ పరిసరాలు భక్తజనాలతో కిక్కిరిశాయి.వేదమంత్రాల నడుమ పురోహితులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో హోమం, అభిషేకం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి సంఘాల ప్రతినిధులు పాల్గొని భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని ఘనంగా జరిపారు.భక్తి నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగగా, వాల్మీకి మహర్షి భక్తులు నూతనంగా ప్రతిష్ఠించిన విగ్రహాన్ని దర్శించుకొని ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహతో కలిసి పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రామాయణాన్ని ప్రపంచానికి అందించిన వాల్మీకి మహర్షి మనకు జ్ఞాన మార్గాన్ని చూపిన దివ్య ఋషి, అని తెలిపారు. వాల్మీకి సంఘం నాయకులు సాయిలు, నరసింహ, సంఘ నాయకులను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. యువత వాల్మీకి మహర్షి ఆదర్శాలను లోకానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆధర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివశంకర్, దండు చంద్రయ్య, మాజీ సర్పంచులు, నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్టాపన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## దళితులపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. ఎమ్మార్పీఎస్ డిమాండ్.







**పెద్దకొత్తపల్లి.సూర్య న్యూస్:** మండలంలోని పెద్దకర్పాముల గ్రామంలో దళితులపై జరిగిన దాడి కలకలం రేపింది. గ్రామానికి చెందిన దళితులకు ప్రభుత్వం కేటాయించిన 16 ఎకరాలు 30 గుంటల సీలింగ్ భూమిపై వివాదం తలెత్తింది.దళితులు ఆ భూమిలో ఏళ్లుగా వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుండగా, కొందరు బీసీ కులానికి చెందిన వ్యక్తులు ఆజమాయిషీ చూపిస్తూ భూమిని దున్నడం ప్రారంభించారని బాధితులు తెలిపారు. ఈ విషయం అడగగా దళితులపై పదేపదే దాడులు జరుగుతున్నాయని, ఇటీవల నిడిగొండ సిద్ధార్థ, మహేష్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన చోటుచేసుకున్నదని వారు పేర్కొన్నారు.దళితులు కోర్టును ఆశ్రయించి స్టేటస్ కో ఆర్డర్ పొందగా, అది అమల్లో ఉండగానే తిరిగి కొందరు భూమిని చదును చేయడం ప్రారంభించారని తెలిపారు. సోమవారం భూమిలో గడ్డి మందు పిచికారి చేస్తుండగా, కొందరు వ్యక్తులు పాత విద్వేషంతో విచక్షణారహితంగా దాడి చేశారని బాధితులు విలేకరులకు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారు పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై దళిత సంఘాల నాయకులు కోళ్ల శివ, చెల్లెపాటి రాజమౌళి, కద్దాల అర్జున్, పరశురాముడు, కదిరేపాడు నరసింహ విలేకరులతో మాట్లాడుతూ దళితులపై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే %ూజ/ూ% అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కేటాయించిన భూములపై ఈ విధమైన దాడులు అసహ్యం అని హెచ్చరించారు.దళిత సంఘాల నాయకులు నిడిగొండ కృష్ణయ్య, బేడ బుడగ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, సీనియర్ నాయకుడు అగ్ర స్వామి తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### - మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శనీయం



**వంగూరు సూర్య న్యూస్.** మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శనీయమని మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు పెంకుల పర్వతాలు అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు తుమ్మలపల్లి వెలుమల్లపల్లి ఉల్లంపల్లి మాచినేనిపల్లి కొండారెడ్డిపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి అన్ని రంగాలలో ఎదగడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన వాల్మీకి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పెంకుల పర్వతాలు ఉపాధ్యక్షులు అమరేందర్ ఉడుత మల్లేష్ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య కోశాధికారి మన్యం కృష్ణ సహాయ కార్యదర్శి దూళ్ల నరసింహ కార్యదర్శులు బుద్ద రమేష్ రవి రాము రమేష్ సలహాదారులుగా కృష్ణయ్య అందుగుల వెంకటస్వామి చంద్రమౌళి పర్వతాలు మహేష్ సలేశ్వరం కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ రావు రాజా రంగారావు బాలస్వామి గౌడ్ హమీద్ ఎల్లా గౌడ్ రమేష్ శివరాములు మీసాల స్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి..

**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి పట్టణంలోని సయ్యద్ పహాడ్ దర్గా సమీపంలో పోలేపల్లి రోడ్డు శివారులో కొంత మంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా కోస్గి ఎస్ ఐ బాలరాజు, సిబంది, టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి పేక ఆడుతున్న 6 గురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ19200 ,పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన పోలీసులు వారిని విచారించారు.పట్టుబడిన వారిలో ఎండి. చంద్ పాష, వెంకటయ్య, ఎండి. జాహీర్ఎండి, అబ్దుల్ రహ్మాన్,ఎండి. మహమూద్ బెగ్ ,ఎండి. ముజాహిద్ గేమింగ్ యాక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు.

సూర్య
www.suryaa.com



## ఐజ పరిధిలో జారీ చేసిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్ పై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలి



**ఐజ సూర్య న్యూస్ :** అనర్హులు కు జారీ చేస్తున్నట్లు గా? పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ రెవిన్యూ కార్యాలయం లో కొందరి మీ సేవా, నిర్వాహకు లు మరియు డాక్యూమెంట్స్ రైటర్స్ తో అధికారులు జత కట్టి? పెద్ద ఎత్తున అక్రామార్జన కు పాల్పడుతు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్, మంజూరు చేస్తున్నారని? ఆరోపణలు వినిపిస్తున్నాయి! దీనితో ఎస్సీ, ఎస్టీ బీసీ,లతో పాటు, వెనక బడిన అగ్రవర్ణ విద్యార్థులు కూడా విద్యా, ఉద్యోగా అవకాశాలలో తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉంది. కావున గౌరవ జిల్లా కలెక్టర్ గారు,ఇప్పటి వరకు ఐజ మండల మరియు పట్టణ పరిధిలో జారీ చేసిన, ప్రస్తుతం దరఖాస్తు చేసుకొన్న ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్ పై విచారణ జరిపించి, అనర్హులకు ఇవ్వకుండా, తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము అని అన్నారు.

## వాల్మీకి జీవితం... అందరికీ ఆదర్శం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణ గ్రంథాన్ని రచించి పరిపూర్ణమైన విలువలను సమాజానికి అందించావారని కొనియాడారు. మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శాలను మనిషికి అడుగడునా బోధించేలా రామాయణ కావ్యాన్ని రచించారని ఆయన తెలిపారు. నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, సూపరిడెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి వాల్మీకి మహర్షి జీవితం స్పూర్తిదాయకం: -బిజెపి జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధా రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం,ఉలిగేపల్లి గ్రామంలో మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులు అర్పించిన జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి. ఈ సందర్భంగా డికె.స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ మహాకవి వాల్మీకి మహర్షి జీవితం స్పూర్తిదాయకమని అన్నారు.కృషి ఉంటే మనుషులు మహనీయులవుతారని, అలాంటి వారిలో వాల్మీకి మహర్షి ఒకరని అన్నారు. అందుకనే వాల్మీకి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా పండుగల జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, గట్టు మండల అధ్యక్షుడు నాగయ్య,బిజెపి సీనియర్ నాయకులు సంజీవ్ భరద్వాజ్, పోలీస్ తిమ్మప్ప, సాయినాథ్ రెడ్డి,రఘు గౌడ్ ఉన్నారు.

## కృష్ణ జలంతో వాల్మీకి మహర్షికి అభిషేకం



**ఉట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కృష్ణ నది తీరం నుంచి బిందెలలో పవిత్ర జలాన్ని తీసుకువచ్చి వాల్మీకి మహర్షి విగ్రహానికి అభిషేకం చేసి పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి, పూజారి రామారావ్, సంజప్ప, దొబ్బలి హన్మంతు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మహర్షి బోధించిన సత్యం, ధర్మం, నీతి మార్గాలను గుర్తుచేసుకున్నారు. అలాగే వాల్మీకి వంశస్తుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని కోరారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# దొంగతనం కేసులో నిందితుని అరెస్ట్ చేసిన పోలీసులు

**- ఆభరణాలు, నగదు రికవరీ**





**పాలమూరు సూర్య న్యూస్:** రాత్రి పూట తాళం వేసిన ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం ఎస్పీడీ జానకి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితుడు దొంగిలించిన ఆభరణాలు నగదు వివరాలను వెల్లడించారు. నాగర్ కర్నూల్ పట్టణం రాంనగర్ కు చెందిన నిందితుడు మహబూబ్ పాషా కార్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. మహబూబ్నగర్ పట్టణం,రూరల్ మండలాల్లోని పలు ప్రాంతాల్లో రాత్రివేళ తాళాలు పగలగొట్టి దొంగతనాలు పాల్పడ్డాడని తెలిపారు. ట్యాంక్ బండ్, రామయ్య బౌలీ వద్ద ఒక కార్ అనుమానాస్పదంగా నిలిచివున్నట్లు సమాచారం తెలుసుకొన్న ఇన్స్పెక్టర్ అప్పయ్య,ఎస్ఐ సీనయ్య సిబ్బందితో అక్కడికి చేరుకొని కార్ తనిఖీ చేయగా పారిపోతుండగా వెంటాడి పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. నిందితుడి నుంచి 43 గ్రాముల బంగారు ఆభరణాలు, 7 కిలోల వెండి వస్తువులు, 26 వేల ఆరు వందల అరవై రూపాయల నగదు,ఒక కారు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో కృషి చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్,రత్నం ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, సిసిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, వన్ టౌన్ ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులను అభినందించారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అపరిచిత, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆహారంపై సర్వహక్కులు చైతన్య యాత్ర:

**- ప్రపంచ ఆకలి దినోత్సవం గా పరిగణించాలి:**

**- జిల్లా కార్యదర్శి జి. నరసింహులు**





**మల్దకల్ సూర్య న్యూస్:** తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ టి వి. వి యు జిల్లా కార్యదర్శి జి.నరసింహులు ఆధ్వర్యంలో మల్దకల్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రపంచ ఆహార దినోత్సవం కాదు ప్రపంచ ఆకలి దినోత్సవం గా నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి నరసింహులు మాట్లాడుతూ ఎన్ ఏ ఏ డబ్ల్యు యు జాతీయస్థాయి పిలుపు మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అక్టోబర్ ఒకటో తేదీ నుంచి 16వ తేదీ వరకు గ్రామాలలో ప్రపంచ ఆహార దినోత్సవం కాదు, ఆకలి దినోత్సవం గా పరిగణించాలన్నారు. రాష్ట్రస్థాయి యూనియన్ల ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికులతో కలిసి గ్రామాలలో పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో చేతినిండా పని ఉండదు, చేసిన పనికి కనీస సమాన వేతనాలు ఉండవు, ఉపాధి హామీలు డిలీట్ ఉపాధి హామీలు, డీలే పేమెంట్లు అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన సామాజిక భద్రత లేకపోవడం వలన దళితులకు, మహిళలకు, పిల్లలపై దాడులు జరుపుకునే ఉన్నాయి. వాతావరణం లో వచ్చే మార్పుల వల్ల వ్యవసాయ కూలీలు నెలలు తరబడి పనులు కోల్పోతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో వల్ల గుంపు మేస్త్రీల చేతుల్లో నిర్బంధం కార్మికులుగా పనిచేస్తున్న వైనం నేటికీ ఉన్నది ఇట్లాంటి పరిస్థితులలో ప్రపంచ ఆహార దినాన్ని వ్యతిరేకిస్తూ పలు నిరసనలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, గోవిందమ్మ, విమలమ్మ, ప్రమీల, తిరుమలేష్, గోవిందు, రాముడు, లక్ష్మన్న, వెంకటేష్, రాజు, నరసయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ పై అనుచిత వాక్యాలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి

**- విజరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎంఎస్పి జిల్లా కన్వీనర్**



**ఐజ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూర్ లక్ష్మణ్ ని ఉద్దేశించి సహచర మంత్రి అనే ఇంకిత జ్ఞానం లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞత కోల్పోయి దున్నపోతు అనీ సంబోదించడం చూస్తే ఇదీ ముమ్మాటికీ కుల వివక్షత తో కూడిన వాక్య లే తప్ప మరొకటి లేదు కాబట్టి తక్షణమే గౌరవ హై కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి ఇట్టి విషయం ను సుమోటా గా తీసుకొని పొన్నం ప్రభాకర్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కు పోలీస్ శాఖ వారిని ఆదేశించాలి అలాగే తెలంగాణ ప్రభుత్వం కు ముఖ్యం గా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం పై స్పందించి వెంటనే బాధ్యత యుతమైన మంత్రి హోదా లో ఉండి సహచర మంత్రి ని గౌరవించే నైతిక విలువలు లేని పొన్నం ప్రభాకర్ ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నా. ఈ కార్యక్రమం లో న్యాయవాది విజయ్ కుమార్, గట్టు మండలం ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు బండారి ఏసన్న, భాస్కర్ పాల్గొన్నారు.

## గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివాసీ కొమరం భీం వర్ధంతి వేడుకలు...



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొమరం వర్ధంతి ని పురస్కరించు కొని ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జాహి రాజులకు వ్యతిరేకంగా పోరాడిన గోండు గిరిజన ఉద్యమ నాయకుడు. ఇతడు అదిలాబా ద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా లోని సంకేపల్లిలో 1901లో జన్మించాడు. జల్ జంగల్ జమీన్ 'భూమి అడవి నీరు'మాదే అనే నినాదంతో ఉద్య మించి వీరమరణం పొందాడు. 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీం నైజాం సర్కారు గుండెల్లో సింహస్వప్నంగా మారిన పోరాటయోధుడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఆయన గుర్తుగా ఆసిఫాబాద్ జిల్లా కు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గా పేరు పెట్టారు. అని సందేశమిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో:కళాశాల ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్.డి.రాజు, మరియు అధ్యాపక బృందం శ్రీదేవి, నేనావత్ లాల్ ,ఆయేషా, రాఘవేంద్ర, జయరాజు, మహేష్, భరత్, సుప్రజ,నాన్ టీచింగ్ సిబ్బంది, గోపాల్,మోహన్,నర్సింహులు,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

# కొత్తపల్లిలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా

**ఉట్కూర్ సూర్య న్యూస్ :** ఉట్కూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మహర్షి జీవిత చరిత్రను స్మరించుకున్నారు. ఆయన రచించిన ఆదికావ్యం "రామాయణం" ద్వారా సత్యం, ధర్మం, న్యాయం, ఆత్మనిబ్బరం వంటి మానవ విలువలను ప్రపంచానికి పరిచయం చేశారని వారు పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచనలు సమాజానికి ఆదర్శప్రాయమైన నీతి మార్గదర్శకాలు అని అన్నారు. తరువాత విద్యా రంగంలో ప్రతిభ కనపరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు నక్క రమాదేవి, యన్. మహేష్ లను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. వారి విజయంపై గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## గ్రామ కార్యదర్శి తో కలిసి జీపీఓలు పని చేయాలి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** ఇటీవల ప్రభుత్వం నియమించిన జీపీఓ లు గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి పంచాయతీ కార్యాలయంలోనే విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. మంగళవారం అడ్డాకుల మండలం ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 8న కోర్టు తీర్పును బట్టి ఎలక్షన్లకు సంసిద్ధత కావాలని, పంచాయతీ సెక్రెటరీలకు, అధికారులకు గ్రామంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలక్షన్లలో పాటించవలసిన నియమాల గురించి సూచనలు చేశారు. ఎలక్షన్లలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. కొత్తగా నియమితులైన గ్రామ పాలన అధికారులు ప్రతి గ్రామపంచాయతీలో బోర్డు పెట్టుకొని అక్కడే ఉండాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అడ్డాకుల తహసీల్దార్ కు పలు సూచనలు చేశారు.

## సిజెఐ పై బుట్టు విసిరిన న్యాయవాదిని అరెస్టు చేసి కట్టినంగా శిక్షించాలి

**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ గావాయి కోర్టు ఆవరణ లో మత ముస్కారుడు న్యాయవాదా ముసుకులో సనాతన ధర్మానికి సంబంధిచిన వాక్యానాలు చేయడం వారిపై దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన చర్య అని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కార్యదర్శి కె గణేష్ అన్నారు ఇది భారత న్యాయ వ్యవస్థ పైన దాడిగా అభివర్ణించవచ్చు భారత రాజ్యాంగం మూల సూత్రాల ఆధారంగా న్యాయవ్యవస్థ పని చేస్తా ఉంది. కానీ ఆర్ఎస్ఎస్ ముసుగుల్లో భారత న్యాయవ్యవస్థ పనిచేయాలన్నారు సంకల్పంతోనే ఈ దాడి జరిగిందని స్పష్టంగా కనబడుతుంది. మరి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ దాడి పై ఎటువంటి చర్యలు తీసుకుంటుంది. వారి వైఖరి ఏమిటో స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. కోర్టులపై దాడిని బిజెపి విధానం ఏమిటో చెప్పవలసిన అవసరం ఉన్నదాని తెలిపారు. అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న న్యాయమూర్తి పై దాడి అమానుషం న్యాయవ్యవస్థను అవమానించడమే రాజ్యాంగ విరుద్ధం మానవత వాదులందరూ ఖండించవలసిన అవసరం కజ్రా హెూలో ఎప్పుడో జరిగిన విగ్రహం కేస్ సెప్టెంబర్ 2025 నెలలో ఒకరోజు సుప్రీంకోర్టు ముందు కు విచారణ నిమిత్తం ఒక పిల్ వచ్చింది. ఆపిల్ సందర్భంగా సిజెఐ చేసినట్టు చెప్పబడుతున్న కొన్ని వాక్యాలు నిన్న ఆయనపై జరిగిన దాడి యత్నానికి కారణం అయ్యుండొచ్చునని అంటున్నారు. బిజెపి పాలనలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే ఈ పాలకులు ఎవరిని రక్షిస్తారో ప్రజలందరూ ఆలోచించాలని మత ఉన్మాదంతో చేసే దాడులను తిప్పి కొట్టాలని బడుగు బలహీన వర్గాలు అందరూ ఐక్యమై ఇలాంటి సంఘటనలను భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలని కఠినంగా శిక్షించాలని ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాదిని సస్పెండ్ చేయాలని ఈ సంఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని న్యాయవ్యవస్థను కాపాడుకోవాలని లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## మెడికల్ విద్యార్థినికి చేయూతనిచ్చిన ఉప్పల.

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని మాడుగుల మండలం కలకండ గ్రామానికి చెందిన నాయని కావేరి ఇటీవల వెలువడిన ఎంబిబిఎస్ మెడికల్ ఫలితాల్లో సీటు సాధించారు. మెడికల్



ఫలితాల్లో సీటు సాధించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాదులోని తన కార్యాలయంలో మంగళవారం 15వేల రూపాయల చెక్కును కావేరికి అందజేశారు. గ్రామాలలో ఆడపిల్లలు ఉన్నత విద్యలో రాణించడం సంతోషమని, నాయిని కావేరిని ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బిఆర్ఎస్వీ అధ్యక్షులు దారమోని గణేష్, వీరబొమ్మ బుచ్చిబాబు, శేఖర్ ,సాయి తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా సజావుగా నిర్వహించడంలో పీ ఓ లు. ఎ పీ ఓ ల పాత్ర కీలకం ...

### - అదనపు కలెక్టర్ యాదయ్య...



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించడంలో పి. ఒ లు, ఎ.పి. ఒ లదే కీలక పాత్ర ఉంటుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్, సహాయ పోలింగ్ సిబ్బందికి సోమవారం నుండి అన్ని మండలాల్లో పోలింగ్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల)లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంలో పి ఒ లు ఎ.పి. ఒ లది కీలకపాత్ర ఉంటుందని, అందువల్ల మాస్టర్ ట్రైనర్ చెప్పే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని సిద్ధం కావాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతిదీ ఎన్నికల నిబంధన ప్రకారమే నడుచుకోవాలని, స్వంత నిర్ణయాలు అమలు చేయడానికి వీలు లేదన్నారు. అందువల్ల నిబంధనలు చదువుకొని అర్థం చేసుకోవాలని, అణువంత అనుమానం ఉన్న మాస్టర్ ట్రైనర్ లకు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు నిబంధనలు అర్థం చేసుకొని పాటించడమే కాకుండా బ్యాలెట్ బాక్స్ తెరవడం, మూయడం పాటించాల్సిన అంశాలను ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ లు శ్రీనివాస్, పి. ఒ లు, ఎ పి. ఒ లు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేను పనులకు పిల్లలను తీసుకెళ్ళరాదు

## పత్తి చేలకు వెళ్తున్న 20 మంది విద్యార్థుల విముక్తి

- వాహనాల్లో కెపాసిటీ కన్నా అధికంగా ఎక్కించుకుంటే
- కేసులు నమోదు చేస్తాం
- ఎస్సై వెంకటేష్ గౌడ్
- పత్తి చేను బాట పడుతున్న విద్యార్థులు పేరిట వచ్చిన సూర్య కథనానికి స్పందన



**లింగాల, సూర్య న్యూస్:** పత్తి చేను పనికి పెద్దలు మాత్రమే వెళ్లాలని పిల్లలను తీసుకువెళ్లారాదని ఎస్సై వెంకటేష్ గౌడ్ సూచించారు. పత్తి చేను బాటపడుతున్న విద్యార్థుల పేరిట ఈనెల 6న సూర్య దినపత్రికలో వచ్చిన ప్రత్యేక కథనానికి వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల నుండి చక్కని స్పందన లభించింది. అందులో భాగంగా మంగళవారం లింగాల మండల పరిధిలోని రాంపూర్ స్టేజి దగ్గర పోలీస్ శాఖ , విద్యాశాఖ , జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ. చైల్డ్ హెల్ప్ లైన్ 1098,కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. పిల్లలను పత్తి చేలకు తరలించరాదని సూచించారు. లింగాల మండలంలోని రాయవరం , లింగాల, అంబటిపల్లి, కోమటికుంట, కొత్తకుంటపల్లి ,సురాపూర్, దత్తారం, శాయిన్ పేట, తదితర గ్రామాల నుండి పాఠశాలలో చదివే విద్యార్థులను బడి మాన్పించి పత్తి చేనుల్లో పనికి తీసుకెళ్తున్నారు.కాగా బడి ఈడు పిల్లలు తెలకపల్లి, లింగాల మండలాలలోని వివిధ గ్రామాల శివారులోని పత్తి చేనులలో వివిధ వాహనాలలో విద్యార్థులను తరలిస్తుండగా పత్తి చేను యజమానులకు తల్లిదండ్రులకు ఎస్సై వెంకటేష్ గౌడ్ నేతృత్వంలోని బృందం అవగాహన కల్పించారు. పత్తి చేనుల్లో పనులు చేయడానికి వాహనాలలో వెళ్తున్న 20 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి స్వగ్రామాలకు పంపించారు. 18సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోరాదని యజమానులకు వాహనదారులకు తల్లిదండ్రులకు సూచించారు. ఇక పై పిల్లలను వాహనాలలో పత్తి చేల పనికి తీసుకువెళ్తే కేసులు నమోదు చేస్తారని హెచ్చరించారు. అదేవిధంగా కెపాసిటీ కన్నా అధికంగా కూలీలను తరలిస్తే వాహనాలను సీజ్ చేసి రవాణా శాఖ అధికారులకు అప్పగిస్తామని వాహనదారులకు సూచించారు. ఓవర్ స్పీడుతో వెళ్ళరాదని. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, వాహనానికి ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్. కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ గౌడ్, విద్యాశాఖ సిఆర్పి హరిలాల్. జిల్లా బాలల సంరక్షణ కమిటీ సుదర్శన్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 యశ్వంత్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియా కోఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్, శ్రీనివాసులు. కానిస్టేబుళ్లు మాల్యా నాయక్, శివశంకర్, హెూంగార్డు రాము, తదితరులున్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం అందరికి ఆదర్శం

### – డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని నారాయణపేట డిఎస్పీ లింగయ్య అన్నారు. మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి



పోలీసు అధికారులు సిబ్బంది పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి గారు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ,ఎస్ బి ఎస్సై నరేష్,ఆర్ ఎస్సై లు శివ శంకర్, శిరీష,డి పి ఓ సూపరింటెంట్ శంకర్ లాల్, స్టాఫ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757